# తెలుగు జ్యోతి


## తెలుగు కళా సమితి ప్రచురణ

సంక్రాంతి - త్రిమూర్తి సంచిక : జనవరి - మార్చి 2021




Date: Saturday, Jan 30th, 2021 • Time: 2:30 PM EST








On March 28, 2021 (Sunday) from 9:45 AM EST

**Telugu Jyothi**
January - March 2021

A Literary Magazine from
**Telugu Fine Arts Society**


తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
Happy New Year
2021
From
TFAS Executive Committee

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society, Inc.

A tax exempt and not for profit corporation: Tax Id# 22-2534166

13 Julie Court, Somerset, NJ 08873: **http://www.tfas.net**


**Board of Trustees 2020-2022**

**President**
**Sreedevi Jagarlamudi**
13 Julie Court,
Somerset, NJ 08873
(732) 470-7055
*president@tfas.net*

**Vice President**
**Bindu Yalamanchili**
6 Bogart Dr,
Bridgewater, NJ 08807
(908) 240-3167
*vicepresident@tfas.net*

**Secretary**
**Usha Darisipudi**
24 Christian Drive
East Brunswick, NJ 08816
(732)718-4184
*secretary@tfas.net*

**Treasurer**
**Jyothi Gandi**
16 Parker Road
Edison, NJ 08820
(732) 208-9599
*treasurer@tfas.net*

**Membership Services**
**Srinivas Cheruvu**
(732) 447-6686
*membership@tfas.net*

**Cultural**
**Anuradha Para**
(201)312-5335
*events@tfas.net*

**IT Services**
**Anuradha Dasari**
(908) 907-1502
*it@tfas.net*

**Youth Services**
**Yasoda Dasika**
(908) 304-3710
*youth@tfas.net*

**Community Services**
**Ravi Annadanam**
(917) 355-5503
*community@tfas.net*

**Advisors**
**Anand Paluri**
**Sudhaker Rayapudi**
**Ram Kolluri**
**Dr. Janani Krishna**
**Hari Eppanapally**

**Telugu Jyothi**
**Vignan Kumar Utukuri**
Editor


**January 31,2021**

## అధ్యక్షురాలి కలం నుండి...



తెలుగు కళా సమితి సభ్యులకు, ఆత్మీయులకు మరియు శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు. అలాగే సంక్రాంతి మరియు 72వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సంవత్సరం మనలో ఎంతో మంది ఇంటి పట్టునే ఉండి సంక్రాంతి పండుగను ఎంతో వేడుకగా జరుపుకున్నారని భావిస్తున్నాము.

మొత్తానికి మనం మరిచిపోలేని 2020 సంవత్సరం వదిలి 2021 వ సంవత్సరంలోకి అడుగు పెట్టాము. గత సంవత్సరము మనందరికీ మరిచిపోలేని ఎన్నో పాఠాలను నేర్పించింది. వాటిలో ముఖ్యంగా పరుగుల జీవితానికి ఒక బ్రేక్ వచ్చింది.
కోవిడ్ మహమ్మారి నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి ఎవరికి వారం గృహనిర్బంధంలో గడుపుతున్నాను. ఎట్టకేలకు Pandemic నుంచి మనల్ని రక్షించడానికి Vaccine కనుక్కున్నారు. ఇది ఒకసారి అందరికీ అందుబాటులో వచ్చి మనందరం వాక్సినేట్ అయిన తర్వాత ఇదివరకు లాగే మన జీవిత సరళిని సాగించవచ్చు అని ఎంతో ఉత్సాహంతో ఎదురుచూస్తూ, త్వరలో మీ అందరితో కలిసి తెలుగు కళా సమితి సంబరాలను జరుపుకుంటామని ఆశిస్తూ, కొన్ని ముచ్చట్లు మీతో పంచుకుంటున్నాను....

డిసెంబర్ 5న దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించాము. TFAS దీపావళి వేడుకలు స్థానిక కళాకారులతో మరియు ఇండియాలో ఉన్న కళాకారులతో కలిసి మీడియా మాధ్యమాల ద్వారా మీ ఇంటికే వర్చువల్ గా వచ్చి కనువిందైన కార్యక్రమాలను అందించాము.

అలాగే డిసెంబర్ 13న మన TFAS Advisor, Sri Ram Kolluri గారితో interactive financial webinar నిర్వహించాం. దీనిలో చాలా మంది పాల్గొని, "how to save on taxes, college education funding, retirement" మరియు ఇంకా ఎన్నో విషయాలు తెలుసుకున్నారు. దానిలో భాగంగా సభ్యులకు మరిన్ని వివరాలు అందించడానికి Ram garu financial articles ని ఈ తెలుగు జ్యోతి పత్రికలో అందజేస్తున్నారు. మీకు ఇంకా ఏమన్నా finance విషయాలు తెలుసుకోవాలని ఉంటే మీ అభిప్రాయాలను tjarticles@tfas.net కి పంపించగలరని కోరుతున్నాం.

ఈ సంవత్సరం January 30న సంక్రాంతి సంబరాలు దిగ్విజయంగా నిర్వహించామండోయ్. ఈ సంక్రాంతి సంబరాలు యూత్ వాలంటీర్స్ మాతో కలిసి చాలా చక్కగానిర్వహించారు. సంక్రాంతి సంబరాలు సందర్భంగా తెలుగు పోటీలు వర్చువల్ గా నిర్వహించాము. ముద్దులొలికే మన చిన్నారులు ఎప్పటిలాగే స్క్రాంతి తెలుగు పోటీలలో ఎంతో ఉత్సాహం గా పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటేలా మన తెలుగుతనానికి వారసులైన మన చిన్నారులు సంప్రదాయ నాట్యాలతో, వీనుల విందైన పాటలతో మనల్ని ఆనంద డోలికల్లో ముంచెత్తారు. అలాగే సంక్రాంతి పండుగ విశిష్టత గురించి మా యువ వాలంటీర్స్ మంచి ప్రజంటేషన్ తో అందరికీ చక్కగా కళ్లకు కట్టినట్టు గా వివరించారు. పోటీలలో గెలుపొందిన విజేతల వివరాలు సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ప్రకటించాము.

ఈ కార్యక్రమాలన్నీ దిగ్విజయం కావడానికి తోడ్పడిన దాతలకు, నా తోటి కార్యవర్గ సభ్యులకు,యువతకు, మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు.

మరో విషయం TFAS కి పర్మినెంట్ mailing address ఏర్పాటు చేశాం. మీ సౌలభ్యం కోసం mailing address వివరాలు దిగువన ఇస్తున్నాము.

P.O. Box 278 , Edison NJ 08818-0278

మార్చి 28న జరగనున్న త్రిమూర్తి ఉత్సవాలకు విచ్చేసి, ఈ శాస్త్రీయ సంగీత కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మీ సహాయ సహకారాలే కొండంత అండగా భావిస్తూ ముందడుగు వేస్తున్నాము. మీ విలువైన అభిప్రాయాలను మాకు తెలియజేస్తారని ఆశిస్తూ... ఈ నూతన సంవత్సరం లో మనందరి ఆశలు ఫలించాలని కోరుకుంటూ..త్వరలో మరిన్ని మంచి కార్యక్రమాలతో మనందరం కలిసే శుభసమయం కోసం ఎదురుచూస్తూ..

సర్వేజనఃసుఖినోభవంతు!!

మీ సేవలో
**జాగర్లమూడి శ్రీదేవి**
**అధ్యక్షురాలు**


తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
సభ్యులకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
సంక్రాంతి
శుభాకాంక్షలు
Happy Makara Sankranti
From
TFAS Executive Committee

# Telugu Fine Arts Society

## Board of Trustees : 2020 - 2022




**Sreedevi Jagarlamudi**
President



**Bindu Yalamanchili**
Vice President



**Usha Darisipudi**
Secretary



**Jyothi Gandi**
Treasurer



**Anu Para**
Cultural Chair



**Anuradha Dasari**
IT Chair



**Yashoda Dasika**
Youth Chair



**Srinivas Cheruvu**
Membership Chair



**Ravi Annadanam**
Community Chair


## Advisory Board




**Anand Paluri**
Chair



**Ram Kolluri**
Member



**Sudhakar Rayapudi**
Member



**Dr. Janani Krishna**
Member



**Hari Eppanapally**
Member


## Telugu Jyothi


**Utukuri Vignana Kumar**
Editor



# సంపాదకీయం

మొన్ననెక్కడో చదివాను, శంకరాభరణం (1980) సినెమా వలన ఆంధ్ర దేశంలో సంగీతాదరణ పెఱిగిందీ అని. విశ్వనాథ్ గారు దాని తరువాత సంగీత పరమైన సినెమాలు చాలా తీశారు. దాదాపు అదే సమయంలో తెలుగు నాట సంగీత విద్యాలయాలల్లో విద్యార్థుల సంఖ్య వందల్లో ఉండేది వేలలోకి పెఱిగింది. విశ్వనాథ్ గారి సినెమాల వలన కానీయండీ, సంగీత కళాశాల Principal గా అయ్యగారి శ్యామసుందరం  గారి లాంటి వాళ్ళ శ్రమ వలన కానీయండీ, సంఘంలో ఆర్థిక పరిస్థితులు మెఱుగవడం వలన కానీయండీ మన శాస్త్రీయ సంగీతం మీదా, నాట్యం మీదా ఆదరణా, ఆసక్తీ చాలా పెఱగటం ఖాయం. ఆ ఆదరణ పెఱగటానికి దాదాపు నలభై సంవత్సరాల నుండీ మన తెలుగు కళాసంఘం కూడా ఇతోధికంగా శ్రమ పడిందని చెప్పకోగలగడం మనకొక గర్వ కారణాం. ఉగాదికీ దీపావళికీ రంగస్థల ప్రదర్శనలే కాక, సంక్రాంతికి మనం నిర్వహించే పోటీలలో వందలాది చిన్నారులు పాల్గొంటారు. ఈ సంవత్సరం కోవిడ్ మూలాన కేవలం Zoom ద్వారా చేయవలసి వచ్చినా, ఆ చిన్నారుల ఉత్సాహం శ్రద్ధా చూడ ముచ్చటగా ఉన్నది. ఆ కారణాల వలననే ఈ యేడు త్రిమూర్తి దినం కూడ అలా 'పరోక్షం' గా జఱుపుకోవాల్సి వచ్చింది. ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ మనం చేయగలిగిన సేవ మనం చేస్తున్నాం అన్నదే మన తృప్తి.

ఇక ఈ సంచిక కి వస్తే:

న్యూ యార్క్: With Love to New York, 'మన' న్యూయార్క్ కి రఘురాం గారి ప్రేమ లేఖ

పెళ్ళి కానుక: అనుబంధాలలో అపార్థాల మీద ప్రకాశ రావు గారి కథనం

నేను వెతుకుతున్నాను: 14 ఏళ్ళ గోళ్ళ సంతోష్ రచన, ఇంత లేత వయసులో ఎంతటి వేదాంతం!

మళ్ళీ పుట్టనీ నాలో మనిషిని: ఒక తీవ్ర నిరాశ నుండి చిగురించిన కొత్త ఆశాభావం, జీవితేచ్ఛ సుగుణ రావు గారి కథనం

వెలిసిపోయిన పాత చీరలు: కరోనా బారిన అభాగ్యుల జీవితాలు ఎలా మండి పోతున్నాయో చక్కగా చిత్రించారు సుబ్బా రావు గారు

నెత్తుటి పాద ముద్రలు: ...... రాళ్ళెత్తిన కూలీలెవఱోయి అని మఱొక మాటు ప్రశ్నించారు జడా సుబ్బారావు గారు

వడ్డీ: తరతరాల నవ్వుల పువ్వులు అక్షరాలలో వెలిగించారు రామలక్ష్మి గారు

నాకు నచ్చిన పద్యం: రాధ గారీ మాటు నన్నయ గారి క్షీర సాగర మథన వర్ణన లో గొప్పలు చూపించారు.

కొత్త వెలుగు: తరతరాల మధ్య అనుబంధం అగాథంగా మాఱితే? అని ప్రశ్నార్థకం వేశారు తాతా రావు గారు

ప్రమాదాలే అవసరాలా: మన కళ్ళు తెఱిపించటానికి కరోనా లాంటి ప్రమాదాలు అవసరమా అని అడుగుతున్నారు సత్య సాయి గారు

మనమింకా మనుషులంగా: బంగారు బాల్యపు జ్ఞాపకాలు తప్ప మఱో సుఖం లేని ఒక అభాగ్య జీవి ఆరాటం రచించారు దుర్గా ప్రసాద్ గారు


## సంపాదక వర్గం

**ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ (సంపాదకులు), ఉప్పల అనంత సుధాకర్, తాడేపల్లి కుమార్, లంకా వేంకట కృష్ణా రావ్, బొగ్గవరపు లవకుశ, తిప్పాభొట్ల రవిశంకర్, తాతా వేంకట సత్య ప్రభాకర మూర్తి**

## తెలుగు కళా సమితి ప్రతినిధులు

**దశిక యశోద, పారా అనురాధ**

# తెలుగు కళా సమితి

## Telugu Fine Arts Society



సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,

## గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

HAPPY

# REPUBLIC DAY

PROUD TO BE INDIAN

**January 26, 2021**

*From*

**TFAS Executive Committee**

# విషయ సూచిక


| | |
|---|---|
| అధ్యక్షురాలి కలం నుండి | 3 |
| సంపాదకీయం | 6 |
| Annuities as a retirement tool – A buyer's guide | 9 |
| న్యూయార్క్ – నాడు , నేడు , రేపు – పన్నాల రఘురాం | 11 |
| పెళ్లి కానుక – ఓట్ర ప్రకాశ రావు | 12 |
| నేను వెతుకుతున్నాను – గోళ్ళసంతోష్ | 14 |
| మళ్ళీ పుట్టనీ, నాలో మనిషిని ! – డాక్టర్ ఎమ్.సుగుణ రావు | 15 |
| నెత్తుటి పాదముద్రలు! – జడా సుబ్బారావు | 19 |
| వడ్డీ – జొన్నలగడ్డ రామలక్ష్మి | 21 |
| నాకు నచ్చిన పద్యం – కాశీనాధుని రాధ | 23 |
| 2021 సంక్రాంతి తెలుగు పోటీలలో విజేతలు | 25 |
| దొండకాయ వేపుడు - బోగా మనోహర | 26 |
| గాల్వాన్ యోధులపై కవిత – వడ్డాది రవికాంత్ శర్మ | 26 |
| కొత్తవెలుగు – చొక్కర తాతా రావు | 27 |
| ప్రమాదాలే అవసరాలా – సత్య సాయి | 31 |
| 2021 Annual Limits for Financial Planning | 33 |
| సంక్రాంతి 2021 సంబరాలు – మా అనుభవాలు – మానికొండ ప్రణవ్, సుధాస్రవంతి | 35 |


**TFAS Event Flyers**


సంక్రాంతి సంబరాలు - 20    Interactive Financial Webinar - 28

Summer Fun Event - 26    Meditation for Mental Health - 30


**Opinions expressed in this volume are those of the authors and not of TFAS.**

# Annuities as a retirement tool – A buyer's guide

**Ram Kolluri CFP®***

**What are annuities?**

In their simplest form, they are an arrangement between an insurance company (the issuer) and an individual (the annuitant), where the issuer promises a stream of income based upon the annuitant's life expectancy, principal invested or accumulated in the policy, and the prevailing interest rates when the income stream begins.

Annuities can be purchased upon the life expectancy of an annuitant or as a joint policy with a spouse added to the income stream calculation.

Annuities come in different flavors – such as strictly fixed income-based contracts or upon various financial indices such as stocks and bonds. The following are examples of such contracts:

- Immediate Annuity (SPIA) – The annuitant pays a lumpsum amount at the beginning of the contract and it is annuitized into a fixed monthly income stream for a certain number of years or life.
- Deferred Annuity Contract – The annuitant may deposit multiple amounts of money during the accumulation period and build the asset base in the contract until annuitization.

  The issuer may offer an attractive interest rate that is credited to the principal base at the time of the purchase (the introductory rate), often followed by a "minimum guaranteed" rate which is much lower than the introductory rate. When the income distributions begin, the rate earned on the principal during the accumulation phase substantially impacts them.
- Variable Annuity (VA) Contract – In this contract, the annuitant chooses to invest in various mutual funds inside the policy (both bond and stock portfolios) with the hope of earning higher returns, while the issuer offers downside protection to the principal during the periods of market volatility. These contracts typically do not offer a minimum guaranteed rate and the allowable interest credited to the principal is often capped.

  Issuers often quote separate (and attractive) rate on the contract that is only available when the annuitant purchases the income stream from the company (annuitization). However, If the buyer chooses to surrender the policy for any reason and seeks the return of his principal, then only the capped interest is allowed in the surrender value calculations. Surrendering the VA policies may also involve substantial penalty charges on the accumulated principal.

**Retirement Planning:**

- Retirement planning typically starts when couples reach their early fifties. The probability of one of the spouses (Ex: male – age 50 and female – age 48) living well into their nineties is extremely high – particularly considering modern medical advances and healthier living habits such as exercising and no smoking.
- The primary goal of retirement planning is to provide a steady, reliable, and inflation-adjusted income stream that enables couples to maintain their lifestyle until the end of their lives.
- US consumers lost approximately two – thirds of the purchasing power of their earnings and savings since the early 1980s due to inflation. This inflationary impact is anticipated to continue for the foreseeable future due to several macroeconomic forces that are presently at play in the United States and abroad.
- History since the 1920s suggests that only equities as an asset class (such as the broad-based blue-chip stock index like the S&P 500) can provide reliable and inflation-adjusted returns and income streams – particularly when held for long periods (ten years or more) in a disciplined manner.
- Bonds can be added to the investment mix to reduce the portfolio volatility – if desired, but at the cost of lowering the overall returns in the long – term.
- Income distributions from retirement savings in equity funds often take the opposite of "dollar-cost averaging" by withdrawing a fixed amount each month. Since retirement often lasts several decades, short-term market fluctuations do not impact monthly distributions or the family's long – term financial security.
- Revolution in information technology since the 1980s has resulted in a dramatic reduction of expense ratios of stock and bond index funds – far below the mutual fund choices that are offered in the variable annuities.
- These ultra – cost index funds often boost total returns to the individuals in retirement, thus generate higher inflation-adjusted income streams – provided retirees learn to ignore the short – term volatility in the financial markets.

**What are the pros and Cons of annuities as a retirement tool?**

**Pros:**

- Principal protection of retirement savings (depending upon the financial strength of the issuing company)
- Psychological comfort from short – term fluctuations in the stock markets
- Tax-deferred growth until withdrawal
- Steady and predictable monthly income – annuitant can choose options between joint and survivor payments – including income for life
- Ability to purchase policy riders such as inflation adjustment to the income
- Some market upside participation by investing in stock and bond funds inside the policy – without risking the principal
- Protection of principal from lawsuits and creditors

**Cons:**

- Unlike the certificates of deposit, money in annuities is illiquid for the duration of the surrender period specified in the policy
- Policies often contain surrender charges – which usually decline over a period
- Payments fixed at the beginning of annuity income payments do not provide a hedge against inflation – leading to the necessity of dipping into the principal of the retirement savings
- Annuity policies often contain multiple layers of fees for each rider added to the policy (such as inflation adjustment to the income), and for the option of adding mutual funds (built-in expense ratios).
- When the policies are annuitized, the income payments end upon the death of the annuitant (or the surviving spouse) – thus leaving no assets to the heirs.

**How is the income from annuities taxed?**

- When an annuity is purchased with after-tax savings, the growth of principal is tax-deferred until the income stream starts, and then it is taxed as a portion of the monthly payment.
- The taxation depends upon the split between the principal accumulated, the growth earned in the contract, and the life expectancy of the annuitant at the time of issuance (called the exclusion ratio).
- When an annuity is purchased in qualified retirement plans such as the 401 k, profit-sharing, or IRA, all income is taxable at the time of the distribution.
- If the heirs inherit an annuity policy with surrender value (before annuitization), they lose a tax benefit called "stepped basis" at death. Then the gains are taxable at ordinary rates to the contingent beneficiaries.

**Bottom line:**

- Annuities are legal policy contracts between an insurance company (the issuer) and the buyer (annuitant) which are far more complex than they sound when pitched as "safe investments".
- Annuities are sold by invoking the subtle art of scaring investors of stock market fluctuations and by offering "guaranteed principal and good returns".
- Often, the guaranteed income streams come with high costs embedded in the contracts.
- Also, annuity policies are sold in several thousands of variations – needing an expert eye to read the fine print to make any sense out of them.
- The contracts, in general, are extremely difficult to read or to understand.
- Investors are encouraged to read these contracts carefully (where possible) and to seek competent advice from independent sources before buying into the policies.



**Mr. Ram Kolluri** is the founding Chairman of Global Wealth Management, LLC Princeton, NJ (www.globalwealthllc.com) a federally registered investment advisory firm (established in 1983) with clients across the nation. Ram is currently a member of the TFAS advisory board and chairs its endowment committee.

**Any questions related to this article or any other topics related to finances you would like to see in Telugu Jyothi, please write to us at tjarticles@tfas.net. We will answer them in the upcoming TJ**

# న్యూయార్క్ – నాడు . నేడు . రేపు

పన్నాల రఘురాం
(తెలుగు జ్యోతి కవితల పోటీలో తృతీయ బహుమతి గ్రహీత)

అందమైన 'న్యూయార్క్' పురి , తలపించేను పురివిప్పిన మయూరి
ఆదిలోనే ఆహ్వానిస్తోంది పచ్చటి 'లేడీ లిబర్టీ' రూపరి,
'అడిరోండాక్' కొండల నుండి గడబిడగా ఉరకలేస్తూ వచ్చిన 'హడ్సన్' నిర్ఝరి
అలల మీదుగా చూస్తోంది ఠీవిగా 'వెర్రజానో బ్రిడ్జ్', ఓ లోహగిరి మాదిరి
అబ్బురంపుగా కృష్ణకాంతులతో జిగిబిగి ముగ్గులు గీస్తోంది 'లింకన్' సొరంగదారి
అమరవీరులకు నిశబ్ద నీరాజనమంటోంది '9/11' స్మారక జలపాత స్వరి
అహోం అంటూ క్రొత్త ఆశలతో, కోటి శ్వాసలతో, ఎగసింది 'ఫ్రీడమ్ టవర్' శిఖరి
ఆబోతు ఎలుగుల పోరు, క్రయ విక్రయాల జోరు, 'వాల్ స్ట్రీట్'న ఆశ నిరాశల పిచికారి
ఆత్రపడుతూ మ్రోగుతోంది 'కాబ్ డ్రైవర్' వేగిరి, అదో శబ్దాయుధ భేరి
అంతలోనే అదరగొడుతోంది 'సబ్వే రైలు' పరిపరి
అచ్చెర పరుస్తోంది 'టైం స్క్వేర్' జిలుగువెలుగుల కళారవళి
అడుగడుగునా అలరిస్తోంది 'బ్రాడ్ వే' వైవిధ్య కళా లాహిరి
ఆడుతూ, పాడుతూ, ఆస్వాదిస్తూ సాగుతోంది వివిధ వర్ణ జనజాజిరి
అటుఇటు, ఎటోకటు అంటూ అరమర పడుతోన్నగజిబిజి విహారి, సరేసరి
ఆకాశాన్నిసైతం ధిక్కరిస్తోంది ఈ 'మన్హాటన్' ఆకాశహర్మ్య రేఖాపురి
అడుగుకో రుచి , మనిషికో భాష , ఇంటికో సంస్కృతి, ఈ పురి ఓ పుష్పమంజరి
అవని కూడలి ఇది, 'బిగ్ ఆపిల్' ఇది, భళాభళి దీని బిగిసిరి...

ఒకనాడు సామ్రాజ్యవాదానికి ధిక్కారం , మరోనాడు నేర ప్రపంచపు కర్మాగారం
ఇంకోనాడు ప్రపంచపు కోశాగారం , ఆ పైనాడు సకల కళల నయగారం
ఎన్నడు తగ్గదు దీని ఆడంబరం , అంతలోనే కలిగే భయానకం...
...అకస్మాతుగా కబళించే విశ్వమారి , ఆవహించే మృత్యువు మాదిరి
భయము పెరిగే సందె నీడలా , తోటి వాడే కింకరుడేమో మరి
తెరవని అంగళ్ళు , ఎగరని లోహవిహంగాలు , ఖాళి వీధులు , కళావిహీనం ఈ నగరి
రోగుల పాట్లు , శవాల గుట్టలు , 'వికారి'లో వచ్చిన మహమ్మారి నువ్వే ఓ వికారి
ఇళ్ల నుండే కొలువులు , క్రొత్త నెలవులకి వలసలు , సామాన్యునికి ఇక్కట్లు
ఎవరికీ వారే 'హడ్సన్' తీరే , శరణు శరణు ఈశ్వరా
త్యాగానికి రూపాలు పలికే దైవాలు , ధైర్యానికి మొలచిన కాల్చేతులు వైద్య సిబ్బంది
ఊపిరికి ఊపిరి , ప్రాణానికి ప్రాణం , ప్రతి భిషక్ అయ్యే కోవిడ్ పాలిట అగ్నిదృక్
హృదయాన ఇడుగు తెగువ , ముఖాన తొడుగు మాస్కు, ఎన్నో త్యాగాలు
ఆర్తులను , ధూర్తులను , కీర్తులను , ఒక్కటిగా చూసే సమవర్తివా
కాల మహిమవా , మానవ దోషానివా , మానని గాయానివా
ఖాళీ వీధులు , జీవం లేని నవ్వులు...
వచ్చెనేమో ఆ వైభవం ,తొలిగేనేమో వెతలు మెల్లగా
పెరిగే సామాజిక దూరం , మారే జీవన విధానం , కాల భ్రమణం , ఆశల అంకురం
చెదరని ధైర్యం , పెరిగే వేగం, న్యూయార్క్ నువ్వే ఆగని కాలపు శకట చక్రం
గమ్యం బహు దూరం , విశ్వాసం మాత్రం పదిలం...
న్యూయార్క్ నువ్వో ఆశల బేహారి , మరలా కావాలి ప్రపంచ ప్రగతికి రహదారి


SIDDHENDRA KUCHIPUDI ART ACADEMY
FOUNDER AND ARTISTIC DIRECTOR: SWATHI ATLURI-GUNDAPUNEEDI
PHONE: 732-429-2948
EMAIL: SIDDHENDRAKUCHIPUDI@GMAIL.COM
WWW.SIDDHENDRAKUCHIPUDIARTACADEMY.COM
HTTPS://WWW.FACEBOOK.COM/SIDDHENDRAKUCHIPUDI

# పెళ్లి కానుక

## ఓట్ర ప్రకాశ రావు

"మన ప్రధాన మంత్రి స్వయంగా ఇంటికి వచ్చి అడిగినా మీ అన్నయ్య చెప్పరమ్మా" అంది మా వదిన.

ఆ మాట, నాలో కొద్దిగా కోపాన్ని ఎక్కువగా నవ్వును తెప్పించింది.

"వదినా నేను సీరియస్ గా అడుగుతుంటే, నువ్వు పాత జోక్ చెబుతున్నావు . నా పెళ్లికానుకగా ఏమి కొంటారో ఇంతవరకు మీకు చెప్పలేదా ! "అంటూ ఆశ్చర్యంతో అడిగాను.

"నువ్వేలానుకున్నా సరే ......మీ అన్నయ్య నాకూ చెప్పరు ...ఎవరడిగినా చెప్పరు .... ఆయననుకొంటేనే చెబుతారు" అంది వదిన.

అన్నయ్య మనసులో మాట అంత తొందరగా పైకి చెప్పరు.వదిన నిజమే చెబుతున్నదనిపించింది.

"వదినా అసలు విషయానికి వస్తున్నాను. నా పెండ్లికి బహుమతిగా అన్నయ్యను ఫ్రిడ్జ్ కొనివ్వమని చెబుతామనుకొన్నాను .వేరే ఏమిచ్చినా తీసుకోనని అన్నయ్యకు చెప్ప " అన్నాను.

"నువ్వే చెప్పవచ్చుగా"

" అన్నయ్య డ్యూటీ మీద క్యాంపు కు వెళ్లినట్లు చెప్పావు ....ఈ రోజు వస్తారో ...రేపు వస్తారో తెలీదు"

"చంద్ర కళా ! నీవు చెప్పింది చెబుతాను ... ఆ తరువాత నీ ఇష్టం ...మీ అన్నయ్య ఇష్టం ..." అంది.

పెండ్లికి ముందు రోజు వదిన వచ్చింది.

"అన్నయ్య రాలేదా "అడిగాను.

"సెలవు దొరకలేదట పెండ్లికి వస్తానన్నారు. పెండ్లికొడుకు వారు పెండ్లి చేస్తున్నప్పుడు మీకేమి పని ఉండదంటూ వాళ్ళ మేనేజర్ సెలవు ఇవ్వలేదంట "

ఫ్రిడ్జ్ గురించి అడుగుదామనుకొన్నాను, అంతలోనే వదిన, " చంద్రకళా ! మీ అన్నయ్యతో ఆ రోజు చెప్పింది చెప్పాను. ఆయన, ఫ్రిడ్జ్ కొంటె ఐదారు సంవత్సరాలలో పాడవుతుంది పెళ్లికానుకగా మనం కొనేది చిరకాలం గుర్తుండేలా ఉండాలి, అని అన్నారు".

"ఏంకొన్నారు? "

"వాళ్ళ ఆఫీస్ లో కొంతమంది ఖాళీ ఇండ్ల స్థలాలు కొంటుంటే, ఒకటి నీ పేరుమీద కొనాలని నిర్ణయించుకొన్నారు." అంటూ ఆ స్థలం ఎక్కడ ఉందో వివరించింది వదిన.

"వదినా ఒక సంవత్సరం ముందు మా స్నేహితురాలి అమ్మ మరణిస్తే వచ్చాను .అప్పటికే ఆలస్యం అయినందువల్ల రిక్షాలో స్మశానమునకు వెళ్లి చూసాను అక్కడా ? ..."అనుమానంగా అడిగాను.

" ఔనమ్మా "అంటూ చెప్పగానే, నాలో కోపం పాదమునుండి తలవరకు ఒక్కసారిగా బుసకొట్టే పాములా పైకి లేచింది.

ఆ సమయానికి నా ప్రక్కన వేరెవరూ లేక పోవడంతో, "ఖర్చులో ఖర్చు ఆ స్థలంలో నాకు ఒక గుంత త్రవ్వి ఉంచమని నేను చచ్చాక పాతిపెట్టడానికి సులభంగా ఉంటుంది చెప్పు". కోపంగా అన్నాను.

"చంద్రకళా ! .. పెళ్లి సమయంలో ఏమిటా అశుభకరమైన మాటలు " అంది వదిన.

" పెద్దమ్మ కొడుకయినా సొంత అన్నయ్యగా భావించాను. ఆ చనువుతో పెండ్లి కానుకగా ఫ్రిడ్జ్ అడిగాను. ఫ్రిడ్జ్ కన్నా తక్కువధరతో లభించే ఆ ఖాళీ స్థలము నా పేర వ్రాయించదలచుకొన్నాడా ? నాకు ఆ ప్లాట్ వద్దు....ఇకపై మీతో అనుబంధము వద్దు. మీరు పెళ్ళికి రాకపోయినా పరవాలేదు మీరు వెళ్ళండి " కోపంగా అన్నాను.

మా వదిన మెల్లగా తలవంచుకొని వెళ్ళింది . మా అమ్మకు జరిగినదంతా చెప్పాను.

"నా చెల్లెలు మరణించిన తరువాత వాడిని నా కొడుకులా భావించాను. పెళ్ళి కానుకగా, ఆ స్మశానం దగ్గర స్థలం కొనాలన్న వాడి ఆలోచన ...ఛీ ! ..ఇక వాడు ఈ ఇంటికి రానక్కరలేదు" కోపంగా అంది అమ్మ.

పెళ్ళిలో అన్నయ్య నాతో మాట్లాడటానికి వస్తే మొహం తిప్పుకొన్నాను .మా అమ్మ అన్నయ్యను చాటుగా పిలిచి బాగా తిట్టి ఇక నా ఇంటి గడప ఎక్కవద్దు అని హెచ్చరించిందంట.

మా వారి ఉద్యోగరీత్యా నేను ఈ ఊరు వదలి పొరుగు రాష్ట్రానికి వెళ్ళాను. ఆ తరువాత అన్నయ్యను చూడలేదు.

నాకు ఇద్దరు ఆడపిల్లలు పుట్టారు . కాలచక్రం వేగంగా వెళ్ళసాగింది . ఇరవై రెండు సంవత్సరములు గడిచిన తరువాత నేను పుట్టిపెరిగిన ఈ ఊరికి మా వారిని ఉద్యోగరీత్యా బదిలీ చేశారు. ఈ ఊరు వచ్చాక మా అన్నయ్య గుర్తుకు వచ్చాడు..బంధం తెగిపోయాక అతని గురించి ఆలోచించడం అనవసరమనిపించింది.

పెద్దమ్మాయికి సంబంధం చూడసాగాము మా తాహతుకు తగ్గట్టు ఒక మంచి సంబంధం మమ్మల్ని వెతుక్కొంటూ రావడం ఆశ్చర్యం, సంతోషం కలిగింది.

మా అమ్మాయి పెళ్ళికి ఈ ఊరిలో ఉన్న మా అన్నయ్యను పిలువదలచుకోలేదు.

పెళ్లి నిరాడంబరంగా జరిగింది .పెళ్ళికి అన్నావదినలు రావడం ఆశ్చర్యం, కోపం, బాధ కలిగింది. వారికి ఎదురైె పలుకరించేఅవకాశం ఇవ్వలేదు .రెండుమూడుసార్లు నాదగ్గరకు రావాలని ప్రయత్నించినా నేనే తప్పుకొని కాస్తా దూరంగా వెళ్లాను.

నా దగ్గరకు వస్తున్న అన్నయ్యని చూడగానే, "స్మశానంలో గొయ్యి తీసిన స్థలంలో నన్ను పాతిపెట్టడానికి వచ్చావా" అంటూ కోపంతో చెప్పగానే తలవంచుకొని వెళ్ళాడు.

మా అమ్మాయి నా దగ్గరకు వచ్చి "అమ్మా నాకు ఒక మేనమామ ఉన్నట్లు ఇంతవరకు చెప్పనేలేదు " అంది.

"నా పెండ్లిలో చిన్న గొడవ.......... మా మధ్య మాటలు నిలిచిపోయింది "అన్నాను.

"ఆయన నాదగ్గరకు వచ్చి పెండ్లి కానుక" అంటూ ఈ పెట్టె ఇచ్చి వెళ్లారు. విప్పిచూస్తే హరిచంద్ర నగర్ లో ఖాళీస్థలం నా నీ పేరుమీద వ్రాసిన అన్నయ్య వీలునామా.

" హరిచంద్రనగర్ లోనా ? ......... అక్కడ ఇల్లుకట్టడానికి ప్లాట్ కొనాలంటే కనీసం యాభై లక్షల రూపాయలవుతుంది . ఇరవై సంవత్సరాలకు ముందు స్మశాన వాటికగా ఉన్న స్థలంలో ఇప్పుడు పెద్ద షాపింగ్ మాల్ కట్టారు "అన్నారు మా వారు.

"ఏమైనా చెప్పారా "

" అక్కడ రెండు ప్లాట్లు కొన్నాము. ఒకటి మీ అమ్మ కోసం..... మరొకదానిలో ఇల్లుకట్టుకొని మేము ఉంటున్నాము. ఇది వీలునామా పత్రం .... అంటే నా మరణం తరువాత మీ అమ్మకు చెందుతుంది. మీకు ఇప్పుడే కావాలంటే ఈ వీలునామా రద్దు చేసి, వెంటనే మీ అమ్మ మీద వ్రాయమంటే వ్రాస్తాను. మీ అమ్మకు పెళ్లికానుకగా ఇవ్వవలసింది ఇన్నేళ్ల తరువాత నీకు పెళ్లికానుకగా ఇస్తున్నాను అంటూ చెప్పారు".

అంతలో మా వియ్యంకురాలు నా దగ్గరకు వచ్చి, " చంద్ర కళా ! ,ఆయన ఏదో చాలా అత్యవసరమైన పని అంటూ వెళ్లారు. ఈ ఊరు మాకు కొత్త .ఈ మధ్యనే ట్రాన్స్ఫర్ అయి ఇక్కడకు వచ్చాము. మా అబ్బాయికి పెళ్లి సంబంధాలు వెతకడం చూసి, మీ ఇంట్లో అమ్మాయి ఉందని మీ చిరునామా ఇచ్చి పంపారు.పెళ్లి పనుల్లో ఆయనను సరిగ్గా గమనించలేక పోయాను . ఆయనకు ఏమంత అత్యవసరమైన పనో ఏమిటో ?" అంటూ అప్పుడే ఎవరో పిలుస్తుంటే అటుగా వెళ్ళింది.

నా కళ్ళలో కన్నీరు........ అన్ని లక్షల విలువైన ఆస్తిని పెళ్లికానుకగా .... నేను ఛీ.. ఫో.. అన్నా, ఇంకా నన్ను చెల్లెలులాగా చూసుకొంటున్న అన్న కాళ్లపైపడి క్షమాపణ కోరాలనిపించింది.

నేను ఎక్కిన ఆటో అన్నయ్య ఇంటివైపు వెళ్ళసాగింది.

(అయిపొయింది)



## నేను వెతుకుతున్నాను

గోళ్ళసంతోష్
9 th Class, Prakasam Dt, AP

నేను వెతుకుతున్నాను
పూల సువాసనలు హత్తుకోవటానికి
భూతకాలం అనే ఇసుక మీద
రేపు అనే పదం చిగురించిందేమో అని
జీవితం అనే వాక్యం లో
ఆనందం అనే అక్షరం కోసం
నేను వెతుకుతున్నాను
మనలో మనకే కనబడని
ఓ ఇంద్రధనస్సు కోసం
ఓ బాటసారి లా
నేను వెతుకుతున్నాను
గాలిలోని పదాల్ని
నా గుప్పెట్లో బంధించి
నా అంతరంగంలో నింపుకోవడం కోసం
నేను వెతుకుతున్నాను
నేను ఏదో తెలియని చిరునామా కోసం
రాబిన్సన్ లా  ఒంటరి దీవి లో వెతుకుతున్నాను
నేను దేని కోసమో వెతుకుతున్నాను



# మళ్లీ పుట్టనీ, నాలో మనిషిని !

## డాక్టర్ ఎమ్.సుగుణ రావు

ఇంకా పూర్తిగా తెల్లవారలేదు.రోడ్డు మీద వెళుతున్న పాల వ్యాన్ హారన్. ఆ పక్కనుంచి వెళుతున్న ఎడ్లబండి చక్రాల చప్పుడు. దూరంగా గుడిలో తిరుప్పావై రాగయుక్తంగా ఆలపిస్తున్న పూజారి. ఆ శబ్దాలూ, స్వరాలూ వింటూ స్నానం పూర్తి చేశాడు రామచంద్రం. పూజగదిలోని దేవుడివైపు దృష్టి సారించి రెండు చేతులు జోడించాడు. బట్టలు వేసుకుని ఇంట్లోంచి బయటకు రాబోతూ బెడ్‌రూమ్ వైపు చూసాడు. ఖాళీగా ఉంది. ఒక్కసారిగా నిర్లిప్తత. దుఃఖం ముంచుకొచ్చింది. ఎప్పుడు ఏ ఊరు వెళ్ళినా భార్య తనకు వీడ్కోలు చెప్పేది.

ఇప్పుడు ఆమె నుంచి తను శాశ్వతంగా సెలవు తీసుకుంటున్నాడు. తనకు వీడ్కోలు చెప్పేందుకు ఆమె లేదు. అమెరికాలో కూతురి దగ్గరకు వెళ్లింది. పిల్లల గురించి బెంగలేదు. అమ్మాయి సుఖంగా భర్తతో అమెరికాలో ఉంది. కొడుకు ఉద్యోగం చేసుకుంటున్నాడు. ఉన్న పొలం, ఈ ఊళ్ళోని ఫారమ్ హౌస్ భార్య పోషణకు సరిపోతుంది. ఇదంతా నిర్ణయించే తను ఈ నిర్ణయానికి వచ్చాడు. ఎవరి బ్రతుకు వాళ్లు బ్రతుకుతారు. నేను మాత్రం బ్రతకలేను అనుకుంటూ తలుపు వేసాడు. ఆటోమేటిక్ తాళంతో తలుపు గడియ పడిపోయింది. మెట్లు దిగాడు.

విశాలమైన తన ఇంటి ప్రాంగణం కేసి దృష్టి నిలిపాడు. ఒకవైపు సర్వెంట్ క్వార్టర్, మరో వైపు సెక్యూరిటీ గార్డున్న కేబిన్. మెల్లగా అడుగులేస్తున్నాడు. ఏ చిన్న అలికిడి వినిపించినా నిద్రలో ఉన్న సెక్యూరిటీ గార్డు తన వెంట పడతాడు. తనకిప్పుడు ఏ సెక్యూరిటీ అవసరం లేదు. ఎవరో చంపేస్తారనే భయం లేదు. తను చావుకు సిద్ధపడుతున్నాడు. ఒక్కసారి, తనివితీరా తను ప్రాణప్రదంగా భావించే ఆ భవనంకేసి దృష్టి నిలిపాడు.

తన తాత, తండ్రి ఆ ఇంట్లోనే బ్రతుకుల్ని ముగించారు. తను మాత్రం చివరి వరకూ ఆ భవనాన్నిదక్కించుకోవడం కోసం పోరాటం చేసాడు. ఫలితం దక్కలేదు. కొద్దిరోజుల్లో ఆ భవనం దాయాదుల చేతుల్లోకి వెళ్ళిపోతుంది. అది తను జీర్ణించుకోలేక పోతున్నాడు. ఏది శాశ్వతం ! ఈ ప్రపంచంలోకి ఒంటరిగా వచ్చాం, అయినా ఏమిటో ఈ భ్రమ !

గేటు తీసి మెల్లగా బయటకు నడిచాడు.

డిసెంబరు మాసపు చలి. నరాలు వణికిస్తున్నది. దూరంగా చలిలో గంటలు కొడుతున్న చప్పుడు. అవి చావు గంటలు. ఎవరో చనిపోయారు ! అదృష్టవంతులు. తనకు బతకడానికి ధైర్యం చాలడంలేదు. చావడానికి మాత్రం గుండెల్నిండా తెగువ ! ఇంతలో తన వెనుక గుర్రపు డెక్కల చప్పుడు. గూడు కట్టిన గుర్రపుబండి.అవి ఇప్పుడు కనుమరుగయ్యాయి. చిన్నప్పుడు తను స్కూలులో గుర్రపుబండి మీద వెళ్ళేవాడు. బండిలో పరుపు, తలగడ.

దాదాపు యాభై యేళ్ళ క్రితం. తనకప్పుడు ఏడేళ్ళ వయస్సు ఉంటుంది. తమలాంటి జమిందారీలకు అది ఒక స్టేటస్ సింబల్.

తమ ఊళ్ళో ఆరోజుల్లో తమది మూడంతస్తుల మేడ. చాలా దర్పంగా కనిపించేది. ఇంటి నిండా నౌకర్లు, పనివాళ్ళు. రోజూ ఎవరో వస్తూ, పోతూ ఉండేవారు. తండ్రిగారు నిరంతరం పొలం పనులు, కోర్టు తగాదాలతో హడావుడిగా ఉండేవారు. తల్లిగారికి ఇంటికి వచ్చిన అతిథులకు వంట చేయడంతోనే సరిపోయేది. తనను చూసుకునేందుకు ఇద్దరు మనుషులుండేవారు. తనను ఎప్పుడూ బయటకు తీసుకువెళ్ళేవారు కాదు.

తన తండ్రిగారికి వారి దాయాదులతో గొడవలు, ఆస్తి పంపకం విషయంలో కోర్టు కేసులు, ఆయన నిరంతరం మధనపడుతూ ఉండేవారు. చిన్నప్పుడు తన మీద హత్యా ప్రయత్నం చాలాసార్లు జరిగింది. అందుకోసం తనను ఎప్పుడూ ఒంటరిగా వదిలేవారు కాదు. తను పెరిగి పెద్దవాడయి, అరవయ్యేళ్ళు వయసొచ్చినా ఇప్పటికీ ఇన్‌సెక్యూరిటీ(అభద్రత)యే !

తాతల ఆస్తులకు వారసుడైన నిన్ను ఈ లోకం నుంచి పంపేందుకు రక్త సంబంధీకులే కుట్ర పన్నుతున్నారు. జాగ్రత్తగా ఉండు నాయనా !, అనేవాడు నాన్న. మనుషులు సృష్టించే విఘాతాలే కాదు, ప్రకృతి ప్రతికూల పరిస్థితులూ తన కుటుంబానికి నష్టం కలిగించాయి. నాలుగైదేళ్ళుగా వరదల బీభత్సం, దాంతో సరి అనుకుంటే అనావృష్టి. ఈ నేపథ్యంలో కోర్టు గొడవలతో ఆస్తిలో సగం పోయింది. ఆ బెంగతో ఐదేళ్ళ క్రితం తండ్రిగారు చనిపోయారు. అప్పటినుంచీ తనది ఒంటరి పోరాటం, చివరికి ఓటమి! వీటన్నిటిని తట్టుకోలేక తను చావుకు సిద్ధపడుతున్నాడు.

"బాబూ, బతకాలని లేదా?" ఎవరో కారు నడుపుతన్న వ్యక్తి కేకలు వెయ్యడంతో ఈ లోకంలోకి వచ్చాడు. అప్పటికి గమనించలేదు. గోదావరి గట్టుకు వెళ్ళే రోడ్డు దాటేడు. అప్పటికి పూర్తిగా వెలుగురేఖలు పరుచుకున్నాయి. నడక వేగం పెంచాడు. పది నిమిషాలలో గోదావరి గట్టెక్కాడు.

ఉరుకులు పరుగులతో గోదావరి. పక్కనే శివాలయం. చెప్పులు విడిచి శివాలయం ధ్వజస్తంభం వైపు నడిచాడు. గుడి మండపం మీద నిద్రపోతున్న సాధు జనం. గర్భగుడిలోని దేవుడికి నమస్కారం పెట్టాడు. శివాలయం దాటి గోదావరి గట్టెక్కాడు. అక్కడ నుంచి మెల్లగా క్రిందికి దిగాడు.

చల్లటి ఇసుకలో నడక ముందుకు సాగలేదు. దూరంగా మెల్లగా వస్తున్న పడవ మీది తెరచాప. తెల్లటి కొంగలా కదులుతకోంది. పడవ నడిపే వ్యక్తి ఏదో పాట అందుకున్నాడు. శివాలయంలో గంటలు కొడుతున్న శబ్దం. రామచంద్రం ముందుకు నడిచాడు.

ఇంకో పది అడుగులేస్తే కాళ్లు తడుస్తాయి. ఆ తర్వాత ఇంకో రెండడుగులు వేస్తే మెడ లోతు నీరు. కాస్త ముందుకు వెళితే గుండె లోతు నీళ్లు. ఇంకో అడుగు వేస్తే శిరస్సు స్నానం అయిపోతుంది. మరి కాస్త ముందుకు వెళితే బతుకు మునిగిపోతుంది.

ఇంకా ఆలోచిస్తూ అడుగు ముందుకు వేసిన రామచంద్రానికి కళ్లు తిరిగినట్టయింది. క్షణంసేపు ఊపిరి పీల్చుకోవడానికి అవస్థ పడ్డాడు. నించోలేక ఆ తడి ఇసుకలో కూలబడ్డాడు. ఛాతీలో నొప్పిగా అనిపించింది. అది క్రమేణా ఉధృతమయింది.

"ప్లీజ్... హెల్ప్..." అంటూ అరిచాడు.

"ఎవరో పడిపోయారు..." ఎవరో అంటున్న మాటలు లీలగా వినిపించాయి, స్పృహ మెల్లగా తప్పుతున్న రామచంద్రానికి.

★ ★ ★

కళ్ళు తెరిచాడు. తెల్లటి గది గోడలు. గదంతా చల్లగా ఉంది. చీమ చిటుక్కుమన్నా వినిపించే నిశ్శబ్దం. ముక్కు నుంచి ట్యూబు పైకి వేలాడుతోంది. తల క్రిందుగా వేలాడదీసిన సీసాలో ఏదో ద్రవం. తలంతా దిమ్ముగా ఉంది. మళ్ళీ మత్తుగా అనిపించింది.

"ఏమయ్యింది తనకి?

తను గోదారొడ్డున పడిపోయాడు. తీసుకొచ్చి ఆస్పత్రిలో వేసిందెవరు? చెన్నైలో ఉన్న కొడుక్కి విషయం తెలిసిందా? భార్యకు ఫోన్ వెళ్లిందా? కూతురి డెలివరీ కోసం అమెరికా వెళ్ళింది, తనకు ఇలా జరిగిందని తెలిస్తే తను వెంటనే వచ్చేస్తుంది? మరి అక్కడ కూతురిని చూసేదెవరు? రకరకాల ప్రశ్నలు.

ఎదురుగా తలుపు వైపు చూసాడు. అద్దం మీద ఐసియు అనే అక్షరాలు.

ఎవరైనా వస్తారేమోనని తలుపు వంక చూస్తూ ఉండిపోయాడు. పావుగంట గడిచినా, ఏ అలికిడి లేదు. మళ్ళీ మత్తు మేఘంలా కమ్ముకుంది. నిద్రలోకి జారుకున్నాడు.

★ ★ ★

"ఎలా ఉన్నారు?" ఆ ప్రశ్నకు కళ్ళు తెరిచాడు. గదిలో లైటు వెలుగుతోంది. అంటే చీకటి పడిందన్నమాట! ముక్కు నుంచి ట్యూబ్ తొలగించారు. సెలైన్ బాటిల్‌లోని ద్రవం అయిపోయింది.

తన కళ్ళలోకి చూస్తున్న డాక్టర్. ప్రక్కనే తెల్లబట్టల్లో నర్స్. "సమయానికి మిమ్మల్ని తీసుకువచ్చారు. చాలా అదృష్టం. హార్ట్ ఎటాక్ వచ్చి గోదారొడ్డున పడిపోయారు. ఎవరో అడుక్కునే వ్యక్తి మిమ్మల్ని చూసి అరిచాడు. చేపలు పట్టే జాలరి, మిమ్మల్ని గోదారొడ్డు నుంచి ఎత్తుకుని తీసుకువచ్చి అంబులెన్స్ ఎక్కించాడు. ఇంతకీ అంబులెన్స్‌కు ఫోన్ చేసింది, వాకింగ్‌కు వచ్చిన ఒక నేవీ అధికారి! ఇక మా కార్డియక్ సెంటర్‌లోకి రాగానే మావాళ్లు ఎడ్వాన్స్ ఐదు వేలు ఎవరిస్తారా అని చూస్తుంటే అది కూడా అయిపోయింది, ఆ విషయములోనూ మీరు అదృష్టవంతులే..." అన్నాడు.

"ఎవరు సార్ డబ్బులు కట్టింది?" అన్నాడు రామచంద్రం విస్మయంగా.

"ఏవరో పెద్దాయన. మీ వీధిలోనే ఉంటారట. మీరు ఆయనకు తెలుసు. కాని ఆయన మీకు తెలీదట! ఇక మీ మేనేజరు రామబ్రహ్మం, విషయం తెలిసి వచ్చాడు. మీ అబ్బాయికీ ఫోన్ వెళ్ళింది. ఆయనా వచ్చేసాడు..." అన్నాడు డాక్టరుగారు, రామచంద్రం చెయ్యి నొక్కి.

ఆయన మాటలకు ఒక్కసారి ఆశ్చర్యానికి లోనయ్యాడు రామచంద్రం.

"తను పడిపోతే ఒక యాచకుడు గుర్తించి అరిచాడు. ఒక జాలరి తనను మోసుకెళ్ళాడు. ఇంకో ఆపద్బాంధవుడు అంబులెన్స్ కు ఫోన్ చేసాడు. ఇంకో పెద్దాయన ఏకంగా ఆసుపత్రికి అడ్వాన్స్ చెల్లించేసాడు."

"వీళ్ళెవరూ తనకు పరిచయం లేరు, అయినా ఆ నలుగురూ తన ప్రాణదాతలు, లోకంలో ఇంత మంచితనం ఉందా?? తను ఇంతవరకూ చూసింది ద్వేషం, అసూయ, పగ.

జీవితం దుఃఖం, జీవితం మానుషం... జీవితం అంటే నిరంతర యుద్ధం... ఇవే తనకు తెలిసినవి. అందుకే ఈ జీవితాన్నుంచి పలాయనం సాగిద్దామనుకున్నాడు మరి"

రామచంద్రం మనసులో ఏదో ఆనందం. కొడుకు వస్తాడేమోనని తలుపు వంకే చూస్తూ ఉండిపోయాడు. పావుగంట తర్వాత కొడుకు వచ్చాడు.

"ఉదయం వచ్చాను, నువ్వు మగతగా వున్నావ్" అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

"ఫరవాలేదు... ఏమీ కాలేదుగా...!" అన్నాడు.

"అమ్మకు చెప్పలేదు. అక్క డెలివరీ ఇంకో వారం రోజులు తను వచ్చేస్తుంది... అందుకే" అన్నాడు. ఆ మాటలకు రామచంద్రం కళ్ళ నుంచి నీళ్ళు జలజలా రాలాయి. వెంటనే అన్నాడు.

"నా గురించి డాక్టరేమంటున్నాడు?" ఆ మాటలకు కొడుకు "ఫరవాలేదు ఇంకో వారంలోగా ఆపరేషన్ చెయ్యాలట... చిన్న ఆపరేషన్ కంగారు పడకు..." అన్నాడు.

"ఒరేయ్ నా దగ్గర దాస్తావేం... డాక్టరూ, నర్సూ మాట్లాడుకుంటూంటే విన్నాను. నాకు "ట్రిపుల్ వెసల్ డిసీజ్" అంటే,

"మూడు రక్తనాళాలకు మూడు బ్లాకులున్నాయి. ఆపరేషన్ కాస్త జటిలమైనదేనంట..." అన్నాడు మెల్లగా కొడుకు, భయంభయంగా. "కంగారుపడకు నాన్నా" అన్నాడు.

రామచంద్రం నవ్వుతూ కొడుకు వంక చూసాడు.

"ఇంతకాలం చనిపోతే బాగుండునని ఆత్మహత్యా ప్రయత్నం చెయ్యబోయాడు. మరిప్పుడు తనకు బతకాలనిపిస్తోంది. తనను రక్షించిన ఆ మహానుభావులు కనిపిస్తే బాగుండును. నిజంగా ఇంత మంచి మనుషులుంటారా! తను పుట్టి బుద్దెరిగి ఎవరికైనా సహాయం చేసాడా? కోర్టు గొడవలతోనే జీవితం గడిచిపోయింది. తన నరనరాల్లో దాయాదుల పట్ల ద్వేషం, కోపం..."

"నాన్నా నేను వెళతాను, బయట ఉంటాను, ఇక్కడ ఎక్కువసేపు ఉంటే ఊరుకోరు" అన్న కొడుకు మాటలతో ఇహంలోకి వచ్చి కళ్ళు మూసుకుని మళ్ళీ నిద్రలోకి జారుకున్నాడు.

★ ★ ★

వారంరోజులు ఐసియులో వున్న తరువాత ఎనిమిదో రోజున ఆపరేషన్ థియేటర్‌కు తీసుకొచ్చారు. "ఏదో తెలీని బాధ... మనసులో గుబులు. ఇంత భయం ఉన్నవాడిని అసలు ఎలా చనిపోదామనుకున్నాను..." అనుకున్నాడు. ఆ రోజు కొడుకు గుడికెళ్ళి తన పేరున అర్చన చేయించాడు.

"డాడీ. కంగారుపడకు, అంతా సవ్యంగా జరుగుతుంది" అన్నాడు. ఆ మాటలకు పేలవంగా నవ్వాడు. కంపౌండర్ వచ్చి ఆపరేషన్ ముందు జరిపే కార్యక్రమం పూర్తి చేసాడు. ఎనస్థటిస్ట్, చేతికి కట్టిన ఇంట్రాకేథటర్‌లోకి సిరంజి గుచ్చాడు. మెల్లగా నరనరాల్లోకి మందు ప్రవేశిస్తోంది.

రామచంద్రం కళ్ళు మూసుకున్నాడు. "తండ్రీ నేను ఆపరేషన్ టేబుల్ మీద చనిపోయినా ఫరవాలేదు, బతికితే మాత్రం. "మళ్ళీ పుట్టనీ నాలో మనిషిని" తనూ జనంలో ఒక భాగం అనే అవగాహనతో బతికే మనిషిని నాలో పుట్టించు... అంతే." అలా అనుకుంటూ కళ్ళు తెరిచి తనకు ప్రాణదానం చేయబోతున్న ఆ ఆపరేషన్ థియేటర్‌లోని అందరికీ రెండు చేతులూ జోడించి మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు.

మెల్లగా మత్తు లోకి జారుకుని స్పృహలో లేని రామచంద్రం పెదాల మీద చిరునవ్వు, కళ్లల్లోని వెలుగు చూసి ఆ ఆపరేషన్ థియేటర్‌లోని వారంతా ఒక్కసారి విస్మయానికి లోనయ్యారు.

"పండిన పంట అంత పైసలు చేసుకొని పేకాడితే, తాగి తందనాలాడితే పైసలు యాడికేంచి ఉంటయి" అనుకున్నాడు వీరన్న మనసులో

శ్రీనివాసశర్మ ఆమె మాటలకు కాసేపు మౌనంగా ఉన్నాడు. కాని అతని ప్రస్తుత పరిస్థితి మౌనంగా, గంభీరంగా, స్వాభిమానంగా ఉండనిచ్చేట్లు లేదు.

"మీరే ఇట్ల అంటే ఎట్ల? గుడి మాన్యాన్ని చూసేది మీరే. గుడికి ధర్మ కర్తలు కూడామీరే. మీరే అమ్మవారిని, అమ్మవారిని నమ్ముకున్న నాలాంటి వారిని వదిలేస్తే మా పరిస్థితి యేమికాను" అన్నాడు

"అన్ని మాటలెందుకు పంతులు.మేము చేస్తున్నచిట్టీల దందాల దివాల దీసింది.చేతిలపైసలు ఆడతలేవు.లేకుంటే మాకు ధర్మం దెల్వదా?న్యాయం దెల్వదా?"

ఆ మాటలు విని ఇంకా ఆమెతో యేమి మాట్లాడాలో తోచక అక్కడే కూర్చుండి పోయాడు.

మళ్ళీ అతనే "అసలు విషయం చెపుతున్నాను అమ్మా! మన ఊళ్ళ ఈ మధ్యచిల్లర దొంగతనాలు ఎక్కువయ్యాయని మీకు తెలుసు కదా. అమ్మ వారికున్న వెండి నగలు, పాత్రలు ఎవడైన ఎత్తుకుపోతాడేమోనని నేను నా భార్య రోజు అమ్మ వారి గుడి లోనే పడుకుంటున్నాం. మూడు రోజుల కింద మా ఇంటిలో ఎవడో దొంగపడ్డాడు. బట్టలు, బాసన్లు, ఉప్పులు, పప్పుల దగ్గరనుండి అన్నిసర్దుకు పోయిండు. దుర్గమ్మ పాదాల సాక్షిగ చెపుతున్నాను, మూడు రోజుల నుండి సరిగ్గ తిండి కూడ లేదు. తిండి లేక పోవడమే కాదు .మారు బట్ట కూడ లేదు. స్నానం చేసి ఒంటి మీది గుడ్డను పిండుకొని అది ఎండే వరకు తుండుతోటే ఉంటున్నను. నా భార్య పరిస్థితి ఇంకా కష్టంగా ఉన్నది.. ఆమె స్నానంచేసి విడిచిన బట్ట ఎండేవరకు చింకి పాత కట్టుకొని వంటిట్లనే ఉంటున్నది" అన్నాడు, అవమాన భారంతో పాటుగా గుండెనుండి తన్నుకు వచ్చిన కళ్ళనీళ్లతో.

అతని మాటలు వినగానే తన చిన్ననాటి స్నేహితునికి వచ్చిన కష్టం చూసి వీరన్న కళ్ళల్లో కూడా నీళ్ళు నిండాయి.

"అయ్యో!అంత పని అయిందా? మాకు తెల్వనే తెల్వదు"అన్నది

"ఔను అమ్మా! మా దరిద్రానికితోడు పులి మీద పుట్రలా ఇది వచ్చిపడింది" అంటూ ఆమె ముఖంలోకి, యేదైనా సాయం చేస్తుందేమో అన్నట్లుగా చూసాడు.

ఆమె అతడిని పట్టించుకోకుండా "శారదా! రాత్రికి ఇంత ఉప్పుడు పిండి చెయ్యి" అన్నది

శర్మ కదలకుండా అక్కడే కూర్చున్నాడు

వీరన్న తన యజమాని భార్యలో ఇటువంటి సందర్భం లోనైనా మానవత్వం కనబడుతుండేమోనని ఆశగా ఎదురు చూస్తున్నాడు

"శారదమ్మ భక్తి టీవీ పెట్టు. కరోనా రాకుండ రోజు ఏవో పూజలు చూపిస్తున్నరు" అన్నది పద్మమ్మ శ్రీనివాస శర్మ వైపు చూడకుండా.

ఆమె తనను గురించి పట్టించుకునేటట్లు లేదని తెలిసినా, తన ఆత్మాభిమానాన్ని పక్కకు పెట్టి, వసారాలో ఆరవెసిన ధోవతులు, చీరల వంక చూస్తూ, అతి కష్టం మీద నోరు పెగుల్చుకొని, "అమ్మా! ఒక్క చిన్న సాయం చేయండి,కనీసం రెండు పాత చీరలు అయినా ఇయ్యండి"అన్నాడు.

"అయ్యో పంతులు !ఎంత మాట అన్నవు.మీరు బాపనోళ్ళు.పెద్ద కులపోళ్ళు.మేము కట్టిన చీరలు మీకిస్తే మాకు పాపం తగలదా?" అన్నది.

ఆమె అలా అనేసరికి , తనమీద, తన కులం మీద అసహ్యం పుట్టి, మెల్లగా అక్కడి నుండి లేచి గేటు తీసుకొని బయటికి వచ్చాడు. అతని వెంట వీరన్న కూడా వచ్చాడు ఇద్దరూ మౌనంగా వీధి చివర ఉన్న గుడి దాకా వచ్చారు. వీరన్న గుడి వైపు చూసాడు. ఆ రోజు శుక్రవారం కావడంతో సీనయ్య అమ్మవారిని చక్కగా అలంకరించినట్లున్నాడు. గ్రిల్స్ వేసిన గర్భ గుడిలో నుండి అమ్మవారు చక్కగా దర్శనం ఇస్తుంది. "ఉన్నంతలో అమ్మవారికి యే లోటు చేయడు"అని అనుకున్నాడు మనసులో

గుడి పక్కన చెఱువు ఉంది. ఆ చెఱువును చూడాగానే, ఇంటర్ మీడియట్ లో మంచిస్టేట్ ర్యాంక్ సాధించి, యే కోచింగ్ లేకుండా ఎమ్ సెట్ లో కూడా మంచి రాం క్ సాధించినా మెడిసిన్ లో సీట్ రాకపోవడం తో కొన్ని నెలల కిందట బలవన్మరణం పొందిన సీనయ్య కొడుకు అచ్యుతం గుర్తుకు వచ్చాడు. చెఱువు గట్టు పైన అసహాయంగా కూలబడిన సీనయ్య పక్కన కూర్చున్నాడు .

"సీనయ్య! నీ పరిస్థితి చూస్తే నాకు గుండె తరుక్కు పోతుంది. తెల్ల కార్డు ఉండబట్టి, రేషన్ సామాన్ సమయానికి రాబట్టి, మాకుల సంఘాలు నెలకు కొన్నిపైసలు మాకు ఇయ్యబట్టి నా బతుకు నడుస్తున్నది లేకుంటే నా పరిస్థితి కూడ నీలాగే ఉండేది. నీకు తెల్వనిదేముంది? ఇన్ని సంవత్సరాల నుండి ఈయన దగ్గర పనిచేస్తున్న అప్పు తీరుత లేదు. ఆకలి తీరుతలేదు. చిన్న నాటి నుండి నీవు నా దోస్తువు. ఇదిగో నా దగ్గర ఒక వంద రూపాయలున్నయి. తీసుకో. కాదనకు" అన్నాడు.

శర్మ వీరన్న చేతులు పట్టుకొని, "వీరన్న! నీది పెద్ద మనసని నాకు తెలుసు. నాకు కష్టం వస్తే నన్ను ఇంటి దాకా రానిచ్చి, నాకు లేదు అని చెపుతారు.అదే నీకు కష్టం వస్తే కనీసం నిన్ను ఇంటిలోకి కూడా రానివ్వరు. ఆ డబ్బులు నీ దగ్గర ఉంచుకో. నేనే యేదైన ఆలోచించుకుంటాను" అంటూ అక్కడి నుండి లేచి అతనికి వీడుకోలు చెప్పి ఇంటి వైపు వెళ్ళాడు.

★★★★★★★★

ఏదో అలికిడికి శర్మకు మెలకువ వచ్చింది.భార్య దూరంగ వెళ్ళి మూలకు పడుకొని వెక్కి వెక్కి యేడుస్తున్నది. ఇంటిలో దొంగ పడినప్పటి నుండి వాళ్ళు గుడిలో కాక ఇంటిలోనే పడుకుంటున్నారు. లేచాడు. లైట్ వేసాడు. అర్థమైంది.భార్యకు నెలసరి వచ్చినట్లుంది. చీర తడిసింది. ఒక పక్క చలి, మరొక పక్క ఉన్న ఒక్క చీర కూడా అసహ్యంగా తయారయింది. ఆమెతో ఏమి మాట్లాడాలో అర్థం కాలేదు. నిదుర చెదిరి పోయింది. సమయం చూసాడు. పన్నెండు అయింది. తలుపు దగ్గరికి వేసి బయటికి వచ్చి నడవడం ప్రారంభించాడు. వెన్నెల కాస్తుంది. కొంత దూరం నడిచాడు. రమేష్ దొర ఇంటికి దాకా వచ్చాడు. గేట్ తీసే ఉంది. ఆరు బయట వీరన్న గుర్రు పెట్టి నిదుర పోతున్నాడు. ఇంటికి ఉత్తరం వైపు కాంపౌండ్ వాల్ కు దగ్గర దండంపైన చీరలు ఆరి వేసి ఉన్నాయి. అతనికి తళుక్కున యేదో ఆలోచన వచ్చింది. నైతికచట్రం లో పెరిగిన అతని మనసు అతన్ని వారిస్తున్నా, అతడున్న బలహీన మైన పరిస్థితులు అతని మనసును ఓడించాయి. అటుకేసి నెమ్మదిగా నడిచాడు, గేట్ దాటాడు. దండెం ఉన్న వైపుకు చేరుకున్నాడు. అందులో వెలిసిపోయిన పాత చీరలు తీసుకున్నాడు. మళ్ళీ మెయిన్ గేట్ వైపునుండి వెళితే ఎవరి కంటనైనా పడతానేమో అనుకొని కాంపౌండ్ వాల్ ఎక్కి దూకి వెళ్ళిపోదామనుకున్నాడు. గోడపైన బలంగా చేతులు ఆనించి ఎక్కబోయాడు.

చేయి జారింది. కాలు అక్కడే ఉన్న ఇనుప రేకుల మీద పడింది.బాగా అలికిడి అయింది.. ఆ శబ్దానికి వీరన్న లేచాడు. ఇంటిలో ఉన్న పద్మమ్మ లేచి,తలుపు తీసుకొని బయటికి వచ్చింది. బయట లైట్ వేస్తూ," ఒరేయ్! వీరన్న ఏందో చప్పుడవుతుంది చూడు" అన్నది.

ఈ అలజడికి భయపడిన శర్మ అతి కష్టం మీద మళ్ళీ గోడ ఎక్కి అవతలి వైపుకు దూకాడు,కాని అక్కడ బాగా పెరిగిన తుమ్మ చెట్లు ఉన్న చిన్న మురికి కాలువ ఉండడంతో, చెట్లను ఒరుసుకుంటూ కాలువలో పడ్డాడు. చేతులకు కాళ్ళకు ముళ్ళు గుచ్చుకున్నాయి, ఒంటి నిండా మురికి అంటింది.

వీరన్న అలికిడి వచ్చిన వైపు వచ్చి, ఎవరో గోడ ఎక్కడం గమనించి వచ్చిన వాడు దొంగ అనుకొని వెంటనే గోడ ఎక్కి తానూ అవతలి వైపుకు దూకాడు. అక్కడ సీనయ్యను చూసి వీరన్న ఒక్కసారిగా నిర్ఘాంతపోయాడు.

సీనయ్యను ఆపరిస్థితిలో చూసిన వీరన్న,అతికష్టంగా " సీనయ్య! యేమి పనిచేసినవు?" అన్నాడు

శర్మ చేతులను ముఖానికి అడ్డుపెట్టుకొని రోదిస్తూ, "నా బుద్ధి భ్రష్టు పట్టింది,నా దరిద్రం నన్ను చేయగూడని పనిని చేయించింది" అన్నాడు.

"అది సరే సీనయ్య! పెద్దింటి వాళ్ళు కట్టుకునే చీరలు నీవు ఎత్తుకుపోతే, రేపు నీ భార్య అది కట్టుకొని ఊళ్ళో తిరిగితే ఇప్పుడు నీవు తప్పించుకున్నా ఎప్పటికైనా నీవే దొంగవని తెలిసేది కదా. ఇంత చిన్న ఆలోచన రాలేదేందయ్య" అన్నాడు జాలిగా. అతని ఒంటికి అంటుకున్న ముళ్లను తీస్తూ.

మళ్ళీ తానే " అయిందేదో అయింది.ఇక్కడి నుండి వెళ్ళిపో "అన్నాడు. శర్మ తన చేతిలో ఉన్న వెలిసిపోయిన పాత చీరలను పారేసి ఆక్కడి నుండి దుఃఖభారంతో పరుగుతీసాడు.

వీరన్న చీరలను పట్టుకొని ఇంటిలోకి వచ్చాడు.

"ఎవడో చిల్లర దొంగ అమ్మా ! నన్ను చూడగానే చీరలు విడిచి పెట్టి పారిపోయాడు"అంటూ పద్మమ్మకు చెప్పి, చీరలను అక్కడ పెట్టి,నులక మంచం వైపు వెళ్ళాడు.

"నీ దొరకు ఎన్ని సార్లు చెప్పిన. గీ గోడ ఎత్తు పెంచమని. వింటెనా. ఈ సారి వచ్చినప్పుడు నీవన్న కొంచెం గట్టిగ చెప్పు.కొంచెం మెల్కగనే ఉండు" అంటూ వచ్చిన దొంగను నోటికివచ్చిన బూతులు తిడుతూ లైట్ బంద్ జేసి తలుపులు మూసుకొని లోపలివెళ్లింది పద్మమ్మ.

దూరంగా వెలిసిపోయిన పాత చీరలు కనిపిస్తున్నాయి. వాటిని చూస్తే శర్మ లాంటి వాళ్ల జీవితాలు కూడా అలాంటివే కదా అనిపించింది అతనికి.

వీరన్నకు నిదుర పట్టడం లేదు. తన మిత్రునికి తాను యేసాయం చేయకపోగా, కనీసం వెలిసిపోయిన పాత చీరలు పట్టుకుపోతున్నప్పుడు తీసుకు పొమ్మన్నా బాగుండేదేమో అనుకున్నాడు. "రేపు వెళ్ళి యేదైనా కనీస సాయం చెయ్యాలి" అనుకున్నాడు.

సీనయ్య దుర్గతికి మనసులో చాలా సేపు దుఃఖపడ్డాడు. "దుర్గమ్మ తల్లి నీవే సీనయ్య కష్టాలు తీర్చు" అని మనసులో మొక్కుకున్నాడు

తెల్లవారుతూనే వీరన్న లేచాడు తన గుడిసెలోకి వెళ్ళాడు. తన భార్య కున్న చీరలలో మంచివి రెండు చేతిలోకి తీసుకున్నాడు.

సీనయ్య ఇంటికి వెళ్ళాడు ఇంటి తలుపులు దగ్గరికి వేసి ఉన్నాయి. "సీనయ్యా!" అంటూ తలుపులను తోసాడు. లోపలి దృష్యం చూడగానే వీరన్నకు ఒక్క సారిగా తన కింద ఉన్న నేల కదిలినట్లు అనిపించింది.సీనయ్య దంపతులు తమ వంటి పైన అంత దాకా ఉన్న ఆ చివరి వస్త్రాలతోనే ఉరి వేసుకున్నట్లున్నారు. దూలానికి నగ్నంగా వేలాడుతూ కనిపించారు. తన దగ్గర ఉన్న రెండు చీరలను వారికి చుట్టి,

"ఘోరం జరిగిపోయింది" అంటూ గుండెలను కొట్టుకుంటూ ఊళ్ళో వాళ్ళకు ఆ విషయాన్ని తెలపడానికి అక్కడి నుండి పరుగెత్తాడు.

★★★

Venkatapathy "VBob" Dhivakarababu
Sr. Lending Officer - NMLS ID:581930
NJ6-133-01-01, 339 Franklin Ave, Wyckoff, NJ 07481
M: 845 664 3095

# నెత్తుటి పాదముద్రలు!

జడా సుబ్బారావు

ఆ పాదాలింకా నడుస్తూనే ఉన్నాయి
పగుళ్లకు కన్నీటి లేపనాన్ని రాసుకుంటూ
ఆ పాదాలింకా నడుస్తూనే ఉన్నాయి
నెత్తిమీద నీలితెరను మోసుకుంటూ
కాళ్లకింద ధూళిపొరను చీల్చుకుంటూ
ఆ పాదాలింకా నడుస్తూనే ఉన్నాయి!
జాతినిర్మాణానికి రాళ్లెత్తిన పాదాలు
ఆకాశహర్మ్యాలను స్వేదంతో నిలబెట్టిన పాదాలు
కమిలిపోతూ కుమిలిపోతూ నడుస్తూనే ఉన్నాయి
ఎర్రటి ఎండలో జీవితాన్ని ధారపోసి నిర్మించిన జాతీయ రహదారులపైనే
నెత్తుటి పాదముద్రలను వదులుతూ
ఆ పాదాలింకా నడుస్తూనే ఉన్నాయి!
గూట్లో వెలిగించిన ఆశలదీపాన్ని తల్చుకుంటూ
ఇంటిచూరుకు తగిలించిన బతుకు పాశాన్ని వెతుక్కుంటూ
పరితపిస్తూ పరిభ్రమిస్తూ
ఆ పాదాలింకా నడుస్తూనే ఉన్నాయి
దారిచూపమని వేడుకుంటూ
ఊరు చేర్చమని దండాలు పెడుతూ
కరిగిపోతూ ఒరిగిపోతూ
ఆ పాదాలింకా నడుస్తూనే ఉన్నాయి!
ఎప్పటికైనా ఆ పాదాలే...
చరిత్రగతిని మార్చే పాఠాలని
ధరిత్రి బరువు మోసే పునాదులని గుర్తించినప్పుడే
ఆ పాదాల నడక ఆగిపోతుంది
ఆ పేదశ్వాసకు ఊపిరి నిలబడుతుంది!

Balaji
Flowers Usa

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

## New Jersey

## Virtual Celebrations

# సంక్రాంతి సంబరాలు

# Sankranthi Sambaralu

**Date: Saturday, Jan 30th, 2021 • Time: 2:30 PM EST**

## COMPETITIONS

- Rangoli (Muggulu)
- Posters/Collage
- Fancy Dress
- Telugu Poem Recital
- Telugu Speaking

Share your own SANKRANTHI CELEBRATIONS videos (30 to 45 seconds). Selected videos will be played in the Sankranthi event.

## OPEN PERFORMANCES

- Singing
- Dancing

*Last date to register :*

**For Competitions : Jan 22nd**

**Open Performances : Jan 25th**

*Special Lucky Draw*

*Prizes for competitions*

For more details visit : www.tfasnj.org

**For additional information:**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Sreedevi Jagarlamudi | 732-470-7055 | Bindu Yalamanchili | 908-240-3167 | Usha Darisipudi | 732-718-4184 |
| Jyothi Gandi | 732-208-9599 | Anuradha Para | 201-312-5335 | Anuradha Dasari | 908-907-1502 |
| Srinivas Cheruvu | 732-447-6686 | Yasoda Dasika | 908-304-3710 | Ravi Annadanam | 917-355-5503 |


*Sponsors*



**Thevan Theivakumar**
Execution Partner, CLFO
Phone : (732)744-3763, Cell : (732)319-8758
ntheivakumar@ft.newyorklife.com
NEW YORK LIFE INSURANCE COMPANY
379 Thornall St , 8th floor, Edison, NJ 08837

**Venkatapathy "VBob"Dhivakarababu**
Sr. Lending Officer - NMLS ID:581930
NJ6-133-01-01, 339 Franklin Ave, Wyckoff, NJ 07481
M: 845 664 3095

*Media Support :*

SAKSHI TV · SUNRISE TV · mana tv HD · TV5 NEWS · TV9 · TVASIA TELUGU HD · US 1 TELEVISION · GNN · GK TV · TELUGU NRI RADIO

# వడ్డీ

## జొన్నలగడ్డ రామలక్ష్మి

నాన్న అమెరికా రావడానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తే అది నాకు గ్రీన్‌కార్డుని మించిన ఆనందాన్నిచ్చింది. వీసా ఫార్మాలిటీసూ, టికెట్లు కొనడం అవడానికి మూణ్ణెల్లు పట్టింది. ఇక వాళ్లు బయల్దేరారనగానే ఉత్సాహం పట్టలేక — తొందర్లో ఏడాది నిండనున్న బాబుకి ఐప్యాడులో నాన్న ఫొటో ఒకటి చూపించి — 'ఎవరో చెప్పుకో' అన్నాను ముద్దుగా.

"గుండు తాత" అన్నాడు వాడు వెంటనే. రెణ్ణెల్లక్రితం మాట్లాడ్డం మొదలెట్టినవాడు అప్పుడే చాలా పదాలు స్పష్టంగా పలికేస్తున్నాడు.

నా గుండె గుభేల్మంది, "గుండు తాతేమిటి? తాతయ్య అనాలి. గుండు అనకూడదు" అన్నాను.

బాబు తల అడ్డంగా ఊపి, "నో, గుండు తాతే!" అన్నాడు. నేను రెట్టించినకొద్దీ వాడు ఇంకా ఇంకా రెచ్చిపోతుంటే, "అసలిది నీకు పుట్టిన బుద్ధేనా?" అన్నాను అసహాయంగా.

అప్పుడే కిసుక్కుమన్న నవ్వు వినిపించింది. చూస్తే అప్పుడే అటుగా వచ్చిన నా శ్రీమతి రాధ చిలిపిగా నవ్వుతోంది.

అర్థమైంది. కోడలి బుద్ధి చూపించింది.

మా పెళ్లినాట్నించీ రాధకి నాన్నతో ఓ ఇష్యూ ఉంది. అదాయనకి తెలియదు. జరిగిందేమిటంటే, మా పెళ్లిలో ఓ సందర్భంలో నాన్న మిత్రుడొకడు రాధ తండ్రితో, "ఆడపిల్లని మనకంటే కాస్త తక్కువున్న చోట్నించి తెచ్చుకోవాలన్న పెద్దల మాట అక్షరాలా పాటించాడు మావాడు! మాట్లాడుతున్నది ఆస్తి గురించి అనుకునేరు. నెత్తిమీద వెండ్రుకల గురించి" అన్నాడు.

విషయమేమిటంటే, మా నాన్నది బట్టతల. రాధ తండ్రికి నెత్తిమీద ఒక్క వెండ్రుక కూడా లేదు. అందుకని అక్కడున్నవాళ్లు నవ్వారు. నాన్నా నవ్వాడు. తన మిత్రుణ్ణి మందలించలేదు సరికదా, తనూ నవ్వి వాళ్ల నాన్నను చిన్నబుచ్చాడని రాధకి నాన్నపై కోపమొచ్చింది.

రాధ నాన్న ఎంత స్పోర్టివో తెలియదు కానీ, అల్లుడి తండ్రి కదా అన్న మర్యాదతోనో ఏమో, గలగలా నవ్వి, "బావగారూ, మీ మిత్రుడు భలే సరసంగా మాట్లాడతారు" అనేశాడు. కానీ రాధ నాన్నని క్షమించలేదు. మొదటి రాత్రే నా దగ్గర ఆ ప్రస్తావన తెచ్చి, "మాకూ టైమొస్తుంది. ఇంతకింతా వడ్డీతో తీర్చుకోనూ" అని సవాలు చేసి, తన కోపం న్యాయమైనదిగా అంగీకరించాకనే ప్రసన్నురాలయింది.

ఆ తర్వాత కూడా ఇంట్లో నాన్న ప్రసక్తి వచ్చినప్పుడల్లా, రాధ తన సవాలు గుర్తు చేసుకునేది. ఐతే నన్నా సవాలు భయపెట్టేది కాదు. ఎందుకంటే తనుబంధుమిత్రులతో మాట్లాడినప్పుడు ఆయనపట్ల గౌరవం ప్రదర్శించేది. నాన్నముందు భక్తి వినయాలు చూపేది. ఆమెకు నాన్నతో ఇష్యూ ఉన్న విషయం నాకు తప్ప వేరెవ్వరికీ తెలియదు.

అందుకే నాన్నని అమెరికా వచ్చి నా దగ్గర ఉండమనడానికి నాకే మాత్రం సంకోచం లేదు. కానీ నాన్నకి స్వగ్రామమంటే మహా ఇష్టం. టీచరుద్యోగంనుంచి ఇలా రిటైరయ్యాడో లేదో, వెంటనే అక్కడికి మకాం మార్చేశాడు. ఇంట్లో ఆధునిక సదుపాయాలన్నీ అమర్చుకుని, ఉన్న పొలాన్ని సాగు చేయిస్తూ, తనకు నచ్చినట్లు స్వచ్ఛమైన వాతావరణంలో గడుపుతున్నాడు. ఆయనతోనే అమ్మ!

నాకిద్దరు అక్కలు. పెళ్లిళ్లయ్యేక ఒకరు ఆస్ట్రేలియాలోనూ, ఒకరు కెనడాలోనూ స్థిరపడ్డారు. నేనేమో అమెరికాలో గ్రీన్‌కార్డ్ హోల్డర్ని. నేడో, రేపో సిటిజెన్నీ ఔతాను. అంతా అమ్మా నాన్నలు కుదిర్చిన పెళ్లిళ్లే చేసుకున్నాం. ఐనా నాన్న మా ఎవరి దగ్గరికీ రాడు. అంతా తన దగ్గరికే రావాలంటాడు. అమ్మయితే, "నాదేముందీ, ఆయన్నొప్పించండి" అంటుంది గుంభనగా. నాన్న లేకుండా తనెక్కడికీ రాదు.

అక్కలకి పిల్లలు ఇండియాలోనే పుట్టారు. వాళ్ల పురుళ్లు అమ్మే పోసింది. నాకు ఏడాదిక్రితం పుత్రోదయమైంది. అమెరికాలో పురిటికి అయినవాళ్ల సాయమంటే, అది నామమాత్రమే కదా! ఆ వాలాయితీ మా అత్తయ్యే తీర్చింది.

అబ్బాయి పుట్టేక అమ్మా నాన్నలకి ఫేస్‌టైం, స్కైపు, జూమ్ వాడుతున్నాం. అప్పుడు అమ్మ మనవణ్ణి చూసి చాలా ముచ్చటపడేది, మురిసిపోయేది. నాన్న ఏదో తప్పదన్నట్లు కాసేపు కనిపించి వెళ్లిపోయేవాడు. ఎటొచ్చీ మా వాడికి ఎనిమిదో నెల రాకుండానే - ఊఁ, ఉక్కుఁ ల్లోంచి బయటపడి అత్త, తాత అనే పదాల్ని - వాల్మీకి 'మరా' నామ జపాన్ని మించి ఉచ్చరించసాగాడు. ఒకరోజు వాడు స్కైపులో నాన్నని చూసి 'తాత్తాత్తాత్తాత్తాత' అన్నాడు.

వెళ్లిపోబోతున్న నాన్న చటుక్కున వెనక్కి తిరిగి, "ఒరేయ్, మళ్లీ అనరా" అన్నాడు. మొదటిసారిగా ఆయన మొహంలో సంతోషం, ఉత్సాహం, ముచ్చట కలగలిపి చూశాను. ఏ మూడ్‌లో ఉన్నాడో మావాడు మళ్లీ, "తాత్తాత్తాత్తాత్తాత" అని ఈసారి ఆ మాటకి బోసినవ్వుల్ని జత చేశాడు.

నాన్న ఐసైపోయాడు. చటుక్కున, "అన్నట్లు వీసాకి పేపర్లు పంపుతానన్నావ్ కదూ! తొందరగా ఆ ఏర్పాట్లేవో చూడు" అన్నాడు.

ఆ తర్వాత చకచకా ఏర్పాట్లు జరిగిపోయి అమ్మా, నాన్నా అక్కడ బయల్దేరారు.

నా ఉద్యోగం ఫిలడెల్ఫియాలో ఐనా, మకాం న్యూజెర్సీలో సిక్లర్‌విల్‌లో. మావాడి పుట్టుకకి మూణ్ణెల్లు ముందే, అక్కడ పెద్ద ఇల్లొకటి కొన్నాను. కూతురి పురిటి సాయానికొచ్చిన అత్తగారు — ఆ ఇంటిని తెగ మెచ్చుకుని, "మేమొచ్చినా, మీవాళ్లొచ్చినా సదుపాయంగా ఉండేలా చాలా పెద్ద ఇల్లు తీసుకున్నావోయ్" అని నన్ను అభినందించింది.

నాన్న నన్ను అంతకంటే ఎక్కువగా మెచ్చుకోవాలని ఆశ. అందుకని అమ్మానాన్నలకు ప్రత్యేకించిన గదిలో వేరే టివి, డెస్క్‌టాప్ ఏర్పాటు చేశాను. వాళ్లకి ఎప్పటికీ ఇక్కడే ఉండిపోవాలనిపించేలా చూసుకోవాలనుకున్నాను. కానీ రాధని నా మనిషిగా నమ్మి, చివరికి నాన్నకున్న ఒకే ఒక్క బలహీనత గురించి కూడా దాచకుండా ఆమెకు చెప్పడంతో, దొంగ చేతికే తాళాలిచ్చినట్లయింది.

నాన్నని ఇక్కణ్ణించి తరిమేసేలా మావాడికి శిక్షణ ఇచ్చి, వాణ్ణే ఆయనపై ప్రయోగించబోతోంది రాధ. ఆమెను ఆపడం నావల్లకాదు.

ఏమౌతుందో తల్చుకుంటే, గుండెలవిసిపోయాయి. రానున్నది అలాంటిలాంటి ప్రమాదమా?

★ ★ ★ ★ ★

బాగా చిన్నప్పుడు నాన్న నాకూ, అక్కకీ ఓసారి 'గుండు కథ' చెప్పాడు. తంబు అనే అప్పటి ప్రసిద్ధ తెలుగు హాస్య, వ్యంగ్య రచయిత వ్రాసిన ఆ కథలో — తిరుపతి వెళ్లి గుండు చేయించుకున్న ఓ యువకుడి పాట్లు కథాంశం. అది చిన్న వయసులో కూడా మమ్మల్ని ఆకట్టుకుని కడుపుబ్బ నవ్వించింది. పక్కనే ఉన్న అమ్మ మాత్రం నవ్వలేదు సరికదా, ముఖం ముడుచుకుని కూర్చుంది. అదేమని అడిగితే, "గుండు మీద జోక్సుకి నవ్వడం నాకు నిషిద్ధం. ఎందుకంటే మీ నాన్నదీ గుండే కదా!" అంది.

నాన్న వెంటనే, "ఏయ్! నాది గుండు కాదు. బట్టతల, అంతే!" అన్నాడు కోపంగా.

"బాగుంది, నాలుగంటే నాలుగు వెంట్రుకలున్నాయని బట్టతల గుండు కాకుండా పోతుందా?" అంది అమ్మ.

"నాలుగన్నావ్ కదూ! నాలుగొందలున్నా సరే వెంటనే గుండు గీయించుకుంటాను" అంటూ నాన్న నాకూ, అక్కకీ తన నెత్తిమీద వెండ్రుకలు లెక్కపెట్టే డ్యూటీ వేశాడు.

అబద్ధమెందుకూ, నాన్నది బట్టతలే కానీ, తలకి అటూ ఇటూ ఉన్న వెండ్రుకలు వందలు కాదు, వేలల్లోనే ఉంటాయి. లెక్కెట్టడం బోరు. అందుకని మేమిద్దరం బిక్కమొహం వేస్తే, అమ్మ జాలిపడి తన తప్పొప్పుకుని నాన్నకి సారీ చెప్పి మమ్మల్ని రక్షించింది.

నాన్న బట్టతల గురించి చాలా కథలు చెప్పింది అమ్మ.

నాన్నకి చిన్నప్పుడు జుట్టు ఒత్తుగానే ఉండేదిట. టెన్తు క్లాసయ్యేక ఏదో విషజ్వరమొచ్చి జుట్టు రాలిపోవడం మొదలెట్టిందిట. జ్వరం తగ్గింది కానీ, నాన్నకి జుట్టు తగ్గడం మొదలైందిట. కాలేజీ వదిలేసరికి ఆయనకి బట్టతల మొదలైందిట. చాలామంది ఆ విషయమ్మై జోకులేస్తే, ఆయన ఉడుక్కునేవాట్ట. పెళ్లి వయసుకే నాన్నకి బాగా బట్టతల వచ్చేసింది.

నాన్న పెళ్లిలోనూ బట్టతల పాత్ర ఉంది. ఆయనకిద్దరు మరదళ్లు. తనిష్టపడ్డ మరదలు, బట్టతలవాడు తనకొద్దంది. "బట్టతలైతేనేం, బావ చాలా మంచాడు" అని అమ్మ ఆయన్ని ఇష్టపడి పెళ్లి చేసుకుంది. ఐతే నాన్నే అంత సులభంగా ఒప్పుకోలేదు. 'బట్టతలైతేనేం' అన్న మాట వెనక్కి తీసుకోవాలని షరతు పెట్టి, అందుకు ఒప్పుకున్నాకనే అమ్మని పెళ్లి చేసుకున్నాడు.

అమ్మకి షరతు పెట్టడమే కాదు, తనకసలు బట్టతల లేనట్లే ప్రవర్తించేవాడు నాన్న. ఎప్పుడు వీలు దొరికినా అద్దం ముందు నిలబడి ఉన్న కాస్త జుట్టునీ తెగ దువ్వేవాడు. వివిధ కోణాల్లోంచి తలని పరీక్షించేక అమ్మని పిలిచి, "ఈవైపునుంచి చూడు. అసలు నాకు బట్టతలుందని అనాలనిపిస్తుందా?" అనడిగిన సందర్భాలు చాలా ఉన్నాయి. అమ్మ ఆయనకి నచ్చే సమాధానం చెప్పేది.

"ఇంకా ఏయే కోణాల్లో బట్టతల కనిపించదో కనుక్కుందుకు, యోగాకు అందని విన్యాసాలెన్నో చేశా" అని అమ్మ మాకు చెప్పింది.

బయటకెప్పుడెళ్లినా నాన్న జేబులో దువ్వెన ఉండేది. ఇంటా బయటా కూడా చీటికీ మాటికీ తల దువ్వేవాడు. ఎవరైనా పక్కనుంటే, "వెధవ జుట్టు ఇట్టే రేగిపోతుంది" అని వాళ్లు వినేలా విసుగు నటించి తనలో తాను మురిసిపోయేవాడు.

నాకు ఆరేళ్లప్పుడోసారి మేమంతా అమ్మమ్మా వాళ్లింటికెళ్లాం. నాన్న, మామయ్యలు సెకండ్ షో సినిమాకెళ్లారు. రాత్రొచ్చి తలుపు తడితే, ఇంట్లో ఉన్నవాళ్లకి నిద్రాభంగమని, సినిమాకెళ్లినవాళ్లకి పక్కలు వీధిలో వేశారు. కానీ నాన్న సినిమానుంచి ఇంటికొచ్చేక, వీధి తలుపు తట్టనే తట్టాడు. తాతగారు తలుపు తీసి, "ఆడాళ్లు ఇప్పటిదాకా కబుర్లు చెప్పుకుని ఇప్పుడే పడుకున్నారు, ఏమైనా కావాలా?" అనడిగారు. దానికి నాన్న, "తను పడుకుంటే సరేలెండి మామయ్యా" అని వెనక్కి వెళ్లబోతే, ఆయన మొహమాట పడుతున్నాడని గ్రహించిన తాతగారు, అమ్మని నిద్ర లేపారు. అమ్మ నిద్ర మత్తులో కళ్లు నులుముకుంటూ అక్కడికొస్తే, "జుట్టంతా ఒకటే దురద, నా దువ్వెన హాల్లో ఎక్కడో పడిపోయింది" అనగానే —

తాతగారికి అర్థమైంది, అల్లుడు అర్థరాత్రి తన కూతుర్ని లేపింది దువ్వెన కోసమని. నవ్వాపుకోలేక పక్కకి వెళ్లిపోయారాయన.

నాకు పదేళ్లప్పుడు తిరుపతి వెళ్లాం. నాన్న, నేను కూడా తలనీలాలు సమర్పించుకున్నాం. తిరుగు ప్రయాణానికి రైలెక్కేక — నాన్న, అమ్మ దేనికో గొడవ పడుతున్నారు. ఏమయిందమ్మా అనడిగితే, "దువ్వెన కాటేజిలో మర్చిపోయాన్రా, నాన్న దెబ్బలాడుతున్నారు" అంది. తను నెమ్మదిగానే చెప్పినా, మా పక్కాయనవి పాము చెవులు కాబోలు — ఒక్కసారి నాన్న మొహంకేసి చూసి ఘొల్లుమన్నాడు.

ఇంటికెళ్లేక ఆ సాయంత్రమే తిరుపతి ప్రసాదం తీసుకుందుకు నాన్న దగ్గరి మిత్రుడు శంకర్రావొచ్చాడు. ఆయన నాన్నని చూసి, "అంత దూరం వెళ్లావ్! తలనీలాలిస్తావనుకున్నాను. ఊరికే మూడు కత్తెర్లేయించుకొచ్చేవా?" అన్నాడు. ఆ తర్వాత నాన్న ఆయనతో పది రోజులు మాట్లాడలేదు.

రోజూ ఎవరో ఒకరు ఏదో ఒకటంటుంటే, నాన్నకి బట్టతల గురించి ఇంత ఉక్రోషముండేది కాదేమో! తననెవరూ చిన్నబుచ్చకూడదని, ఆయన అందరితో మంచిగా ఉండేవాడు. క్లాసులో పాఠాలు శ్రద్ధగా చెబుతూ, విద్యార్థులకు తలలో నాలుకలా ఉండేవాడు. దాంతో సాధారణంగా ఎవరూ ఆయన బట్టతల గురించి ఆయన ఎదుట మాట్లాడేవారు కాదు. ఎప్పుడైనా ఎవరైనా మాట్లాడితే, ఆయన వారిని వారికి తెలిసే విధంగానే దూరం పెట్టేసేవాడు....

ఇప్పుడాయన మనసు నిండా ఆత్మీయత నింపుకుని మనవణ్ణి చూడ్డానికి వస్తుంటే — ఆ మనవడు ఆయనకి ఉన్న నాలుగు వెండ్రుకల్నీ కూడా గుర్తించకుండా ఆయన్ని "గుండు తాత" అనబోతున్నాడు.

తట్టుకోగలడా ఆయన? ఆ ఉక్రోషంలో ఆయన అట్నించటే వెనక్కి వెళ్లిపోతానని పట్టుబడితే ఏంచెయ్యాలి? అలా అనకపోయినా, అన్యమనస్కంగా ఇంటికొచ్చి, ముళ్లమీదున్నట్లు కొన్నాళ్లిక్కడుండి వెళ్లిపోతే నాకెంత అసంతృప్తిగా ఉంటుంది?

'కానున్నది కాక మానదు. రోట్లో తలెట్టి రోకటి పోటుకి వెరవనేల?' అని మందలించింది మనసు.

★ ★ ★ ★ ★

ఎయిర్ పోర్టులో మనవడు తమకి స్వాగతమివ్వాలని నాన్న ఆర్డరు. అది శిరసావహించి — నేను, రాధ, మావాడు ఎయిర్‌పోర్టుకి వెళ్లాం. అమ్మ, నాన్న కనబడగానే ఎదురెళ్లాం. వాళ్లిద్దరి దృష్టీ మామీద లేదు. రాధ చంకలో ఉన్న బాబుమీదే ఉంది.

వాళ్లు దగ్గరవగానే రాధ, "అటు చూడు, ఎవరు నాన్నా?" అంది. రాధ శిక్షణ మామూలుదా - బాబు అమ్మని కూడా పట్టించుకోకుండా, నాన్ననే చూస్తూ, "గుండు తాత!" అని బోసి నవ్వులు చిందించాడు.

రాధ అనుకున్నది సాధించింది. ఏం జరుగుతుందోనని ఊపిరి బిగబట్టాను. నాన్న మాకు దగ్గరగా వచ్చి, "ఏమన్నావురా? మళ్లీ అను" అన్నాడు. కానీ ఆయన మొహంలో కోపం లేదు. తెగ మురిసిపోతూ చేతులు చాపాడు.

రాధ వడ్డీతో తీర్చుకుంటానని అంది.

కానీ నాన్నకి మనవడు వడ్డీ అన్న విషయం ఆమెకి స్ఫురించినట్లు లేదు. లేదా తన ఉద్దేశ్యమూ అదేనో మరి......

---0---

# నాకు నచ్చిన పద్యం

## కాశీనాధుని రాధ

(సిలికానాంధ్ర వారి పత్రికలో మొదట ప్రచురించబడింది)

మ. నరచాపప్రవిముక్తదారుణబృహన్నారాచధారల్ భయం
కరదైతేయనికాయకాయములపైఁగప్పెన్ దిశల్ నిండ బం
ధురధాత్రీధరతుంగశృంగతటసందోహంబుపైఁ గప్పుదు
ర్దర ధారాధర ముక్త సంతత పయోధారాళిం బోలుచున్

ఆదిపర్వం, ద్వితీయాశ్వాసం, పద్యం. 23

మ. పతదుర్వీధరధాతునిర్ఝరజలాభంబై మహాదేహని
ర్గత సాంద్రారుణపూర మొక్కమొగి నొల్కం ద్రెస్సి నారాయణో
న్నతదోర్దండవిముక్తచక్రనిహతిన్ నాకద్విషన్మస్తక
ప్రతతుల్ ఘోరరణంబునన్ బడియె భూభాగంబు గంపింపన్

ఆదిపర్వం, ద్వితీయాశ్వాసం, పద్యం. 24

ఈ రెండు పద్యాలు నన్నయగారి భారతంలో ఆదిపర్వం ద్వితీయాశ్వాసం లోనివి. నరనారాయణులు రాక్షసులతో చేసిన యుద్ధవర్ణన ఇది.

నాకు నచ్చిన "పద్యం" అంటూ "పద్యాల" గురించి వ్రాస్తున్నావెందుకు ? అంటారా... కొన్ని సందర్భాల్లో పద్యాలు కొన్ని జంటగా వస్తుంటాయి. ఇక్కడ నరుడి గురించి చెప్పి, నారాయణుడిని, నారాయణుడి గురించి చెప్పి, నరుడిని వదిలెయ్యడం సమంజసం కాదుకదా వాళ్ళిద్దరు ఒక జంట. అందుకని రెండు పద్యాలు.

సంగతి సందర్భం లేకుండా ఏవిషయాన్ని చెప్పినా బాగుండదు కనుక ఇక్కడ కాస్త నేపధ్యం చెప్పుకుందాం. " ఏయది హృద్యమపుర్వం బేయది ...ఎద్దాని వినిన ఎరుక సమగ్రంబై యుండు" అలాంటి కధ మాకు చెప్పు అంటూ శౌనకాది మహామునులు కధాకధనదక్షుడైన సూతుడిని అడగ్గా అతడు చెప్పడం ప్రారంభిస్తాడు. అలా మొదలైన భారతకధ యొక్క ఉపోద్ఘాతం అంతా కథలో కధగా గొలుసులా అల్లుకుని, ఆదిపర్వం చతుర్ధాశ్వాసంలో శకుంతలా దుష్యంతుల వృత్తాంతం వరకు సాగింది. అక్కడి నుంచి కురువంశం యొక్క అనుక్రమణి చెప్పబడుతుంది.

జనమేజయుడు చేసిన సర్పయాగంలో పాములు నశించటానికి కారణం ఏవిటి? కన్నతల్లి అయిన కద్రువ కొడుకులకు శాపం ఎలా ఇచ్చింది? అని శౌనకాదులు ప్రశ్నించగా గరుత్మంతుని కధ మొదలు పెడతాడు సూతుడు. ఈ కధలో గరుడుని తల్లి వినత, తన సవతి అయిన కద్రువకు దాసి కావడానికి కారణం – ఉచ్చై శ్రవం అనే గుఱ్ఱాన్ని గుఱించిన పందెం. కనుక ఆ అశ్వం క్షీరసాగరంలో పుట్టిందని చెప్పటానికి మళ్ళీ ఆకథ. క్షీరసాగరమధన కధ అందరకీ తెలిసిందే. పని ప్రారంభించడానికి ముందు చేసుకున్న ఒప్పందం ప్రకారం పాలసముద్రంలో పుట్టిన అమృతాన్ని దేవతలు, రాక్షసులు పంచు కోవాలి. కాని దేవతలు, విష్ణువు సహాయంతో, అమృతాన్ని రాక్షసులకి అందకుండా చేస్తారు.

అమృతం తమకి దక్కకుండా మోసం చేసిన దేవతల మీదికి రాక్షసులు అంతకాకారులై (యముడి వంటి రూపంతో అంటే మృత్యుదేవతల్లా) యద్ధానికి వెళతారు. అమృతపానం వల్ల చావులేక పోయినా, చావుదెబ్బలు తిని అల్లాడిపోతారు దేవతలు. అప్పుడు "తమ దారుణబాణప్రయోగంచేత దేవతాసమూహాన్ని కప్పివేసిన ఆ రాక్షసులని", కోదండచక్రోద్యతభుజులు(విల్లుని ధరించి నరుడు, చక్రాన్ని ధరించి నారాయణుడు ఉన్నతమైన భుజాలతో), మహాదారుణులు (భయంకరమైన ఆకృతి గలవారు), వీరలక్ష్మీరమణులు (వీరలక్ష్మిచే వరించబడ్డవారు) అయిన నరనారాయణులు, కోపంతో వారింప శక్యంగాని పెనుగాలిలాగ, ఎదుర్కొన్నారట.

యుద్ధం "సీను" అనగానే మనకి పౌరాణిక చిత్రాలు గుర్తుకొస్తాయి. వీటిలో వీరుడు, ప్రతివీరుడు ఆయుధాలని ప్రయోగిస్తుండగా అవి, వాళ్ళిద్దరి మధ్య ఉన్న ఇరవై అడుగుల దూరాన్ని విస్మరించి, విసుగు, విరామం లేకుండా, బోలెడంత దూరం ప్రయాణంచేసి మరీ వస్తాయి ప్రయోగించబడిన వాడిమీదకి. లేకపోతే ఒక దాన్ని ఒకటి ఢీకొని కింద పడతాయి.

ఈ సన్నివేశాన్ని నిగ్రహానికి మారుపేరైన నన్నయగారు ఎలా నిర్వహించారో చూద్దాం. ఇక్కడ నరనారాయణులు చేయవలసినది దుష్టశిక్షణ, శిష్టరక్షణ. ఇది ఎంతో ఖరాఖండిగాను (నిక్కచ్చిగాను), ఉద్దండతతోను సాధించ వలసిన కార్యం. అందువల్ల ఇక్కడ

కాలయాపన లేకుండా, కార్యసాధన జరిగినట్టు చెప్పడం జరిగింది. అంతేకాక మారుతతుల్యవేగులైన ఆ నరనారాయణులు ధరించే ఆయుధాలు విల్లు, చక్రము. అందుకే వాళ్ళు ఎలాంటి ఆయుధాలు ఎన్నెన్ని ప్రయోగించి ఆ రాక్షసులని ఎదుర్కొన్నారు అని వర్ణించకుండా తిన్నగా వారి “ఉద్ధతి, కౌశల్యం దేనిలో కనబడుతుందో ” ఆ విషయంలోకి దిగుతారు నన్నయ.

మొదటి పద్యంలో నరుడి బాణప్రయోగమూ, దాని ఫలితమూ చెప్పబడింది. ఈ విషయాన్ని చక్కని ఉపమాలంకారంతో వర్ణించడం జరిగింది.

“నరచాప ప్రవిముక్త దారుణ బృహన్నారాచధారల్” అంటే నరుని విల్లునుండి ఎడతెరపి లేకుండా, ధారాపాతంగా వెలువడిన భయంకరమైన బాణాలు. “దిశల్ నిండ” అంటే దిక్కులన్నీ నిండిపోయి (అంటే అన్నివైపులనుండి వచ్చి). “భయంకర, దైతేయ, నికాయ, కాయములపై” మహాభయంకరులైన ఆ రాక్షస సమూహాల శరీరాలను “కప్పెన్” ముంచివేశాయి. ఇలా జరగడాన్ని ..

“బంధుర ధాత్రీధర తుంగ శృంగ తట సందోహంబు పై కప్పు “- గుంపులుగా ఉన్న, అందమైన పర్వత శిఖరాల అంచుల మీద ఆవరించుకుని ఉన్న “దుర్ధర ధరాధర ముక్త సంతత పయోధారావళిన్ పోలుచున్ “ - భరింప శక్యం కాని దట్టమైన మేఘాల గుంపు నుండి ఎడతెరపి లేకుండా జాలిపడుతున్న నీటి (వర్ష) ధారలతో పోల్చారు నన్నయ.

పోలిక ఎప్పుడూ సమ ఉజ్జీలకే చెబుతారు. ఇక్కడ భయంకరాకారాలు గల రాక్షసులని కమ్మివేసే బాణాలను ఉన్నతమైన పర్వత శిఖరాలను కప్పివేసిన మేఘసముదాయాల నుంచి జారే ఎడతెగని వర్షధారలతో పోల్చడం ఎంతో ఉదాత్తంగా ఉంది.

ఇక రెండవ పద్యం నారాణుని చక్ర ప్రయోగానికి ఫలితాన్ని వర్ణించేది. “నారాయణోన్నతదోర్దండవిముక్తచక్రనిహతిన్” అంటే నారాయణుని గొప్ప దండాల వంటి భుజాల నుండి వెలువడిన(ప్రయోగించ బడిన) చక్రం యొక్క దెబ్బ చేత. ఇక్కడ చక్రానిది కాదు గొప్పతనం దాన్ని ప్రయోగించిన నారాయణుని భుజబలం. ఈ కార్యం వల్ల జరిగిందేమిటి?

నాక ద్విషత్(స్వర్గానికి శత్రువులైన రాక్షసుల) మస్తక ప్రతతుల్ (బోలెడు తలలు/తలల సమూహాలు) మహాదేహ (పెద్ద శరీరాల నుంచి), సాంద్ర అరుణ పూరము( చిక్కటి ఎర్రని రక్తప్రవాహం), ఒక్క మొగిన్ ఒల్కన్(ఒక్కసారిగా ఒలికి పోగా) త్రెస్సి(తెగిపోయి) భూభాగంబు కంపింపగన్ (భూమి ఆదరిపోయేటట్టు) ఘోర రణంబునన్(భయంకరమైన యుద్ధంలో) పడియె.

మొదటి పాదంలో ఉన్న “పతదుర్వీధరధాతునిర్ఝరజలాభంబై” అన్న సమాసంలో “ఆభ” అంటే సమానం, కాంతి అని రెండర్థాలు. వీటిలో సమానం అన్న అర్థం తీసుకున్నట్టయితే, తలలు తెగిన రాక్షసుల శరీరాల నుండి ఉబికి వస్తున్న రక్తపుధారాలు ఈ విధంగా ఉన్నాయంటూ పోలిక చెప్పబడింది.

పతత్ (పడుతున్న/జారుతున్న) ఉర్వీధర (పర్వతం యొక్క ) ధాతు నిర్ఝర జల (ధాతువులతో కలిసి ఎర్రగాఉన్న సెలయేటి నీటితో) ఆభ (సమానమై) — కొండల మీద ఉండే గైరికాది ధాతువుల వల్ల దానిమించి దూకే సెలయేళ్ళ లోని నీరు ఎర్రగా ఉంటుంది. కనుక తలలు తెగి కింద పడుతున్న పర్వతాకారులైన రాక్షసుల శరీరాలనుండి పెల్లుబికి వస్తున్న రక్తపు ధారాలను కొండలపైనుంచి జారే ఎర్రగా ప్రకాశిస్తున్న సెలయేళ్ళ నీటితో పోల్చడం అన్నది - అతికినట్టు ఒప్పిన ఉపమ.

ఈ పద్యాల్లో మరోవిశేష మేమిటంటే రెండు మత్తేభవృత్తాలు. భయంకరులై విజృంభించిన రాక్షసులని ఢీకొని తొక్కి వెయ్యడం అన్నది మదించిన ఏనుగులవంటి నరనారాయణులకే చెల్లుతుంది. మరి ఇటువంటి వర్ణచిత్రాలని సృష్టించడం నానారుచిరార్థ సూక్తినిధియైన నన్నయభట్టుకే చెల్లింది.

GENOMIC DIAGNOSTICS NA
FDA EUA authorized COVID-19 Diagnostic Test Kits.
(973) 801-5800 www.GenomicsNA.com

## 2021 సంక్రాంతి తెలుగు పోటీలలో విజేతలు

### Telugu Speaking Winners

**Junior Category**

| | |
|---|---|
| First Prize | Saatwika Chakkilam |
| Second Prize | Puruhootika Nookala |
| Third Prize | Saisrikar Polepalle |

**Sub-junior Category**

| | |
|---|---|
| Consolation Prize | Sanvy Boddu |

### Telugu Poem Reciting Winners

**Junior Category**

| | |
|---|---|
| First Prize | Meghana Neelisetty |
| Second Prize | Puruhootika Nookala |
| Third Prize | Saatwika Chakkilam |
| | |

**Sub-junior Category**

| | |
|---|---|
| First Prize | Jaithasri Tirumalasetty |
| Second Prize | Saanvi Boddu |
| Third Prize | Amulya Boddu |




Polepalle Foundation and the HELP Foundation.org

HELP FOUNDATION
HEALTH AND EDUCATION FOR LESS PRIVILEGED

We (Sankara Rao, as a Board of Trustee from 1984 to 87 and Madhavi Polepalle, as a volunteer) havebeen associated with the TFAS since its inception in 1984, and also are proudly associated with the TriMurthy Day since its inaugural event in 1987. It is our wish this tradition be continued in the years to come. We are and will be very happy to sponsor the annual TriMurthy Day thru Polepalle Foundation and HELP Foundation.org jointly. We want to thank TFAS for giving us this opportunity.

# దొండకాయ వేపుడు

బోగా మనోహర

దొండకాయల వేపుడు 'Air Fryer' లో ఎక్కువ నూనె లేకుండా ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం, రండి!

**కావాల్సిన పదార్థాలు**

| | |
|---|---|
| దొండకాయలు | ఆర కిలో |
| నూనె | కొంచెం |
| ఎండు మిరపకాయలు | 2 |
| వెల్లుల్లి | 2 |
| ఆవాలు, జీలకర్ర | కొంచెం, కొంచెం |
| కరివేపాకు | 10 లేదా 12 రెబ్బలు |
| వేరుశెనగ పప్పు (పల్లీలు) | పావు కప్పు |
| కొబ్బరి పొడి | 2-3 టీ స్పూన్లు |
| పసుపు | ఆర టీ స్పూను |
| కారం | ఒక టీ స్పూను |
| ఉప్పు | రుచికి తగ్గట్లు |
| కొత్తిమీర | అలంకారణకు |

**తయారు చేయు విధానం**

Air Fryer పాత్ర లో దొందకాయలు వేసి పైన నూనె కొద్దిగా స్ప్రే చేసుకోవాలి. తరువాత 375 డిగ్రీల ఉష్ణోగ్రత, 15 నిమిషాల సమయం Air Fryer లో నిర్దేశించాలి. ప్రతి 5 నిమిషాలకు ఒక సారి పాత్రని బయటకి తీసి దొందకాయాల్ని అటూ ఇటూ కలపాలి. 15 నిమిషాల తరువాత దొందకాయాల్ని బయటకి తీసి ఒక పళ్ళెం లో పోసుకోవాలి. పోపు గింజలు, కరివేపాకు, పల్లీలు బాణలి లో వేసి, కొంచెం నూనె లో వేయించిన తరువాత పళ్ళెంలో ఉన్న దొందకాయాల్ని వాటితో కలిపి, అందులో పసుపు, ఉప్పు, కారం వేసి కలియబెట్టాలి. 5 నిమిషాల తరువాత కొబ్బరి పొడి వేసి, బాగా కలియబెట్టి పొయ్యి ఆపేయాలి. కొంచెం చల్లారిన తరువాత, నిమ్మ రసం పైన చల్లి, కొత్తిమీర తో అలంకరించుకుంటే, ఎంతో రుచికరమైన, తక్కువ నూనెతో ఆరోగ్యకరమైన దొండకాయ వేపుడు మీ కోసం సిద్ధం! వేడి వేడి

# గాల్వాన్ యోధులపై కవిత

వడ్డాది రవికాంత్ శర్మ

అతడు అచేతనంగా పడుకొని ఉన్నాడు ../
ఎప్పుడు చేతనుడవుతాడో వైద్యునికే ఎరుక ../

గాల్వాన్ లోయలో .../
లేహ్ పర్వతానునుపుల్లో ../
అడుగు తీస్తే అడుగెయ్యలేని .../
ఎత్తుపల్లాల్లో ..../
దశాబ్దాలుగా దేశాన్ని కాపుగాస్తున్నాడు ../

తలపగిలి నెత్తురోడుతున్నా కనురెప్ప వాల్చనన్నాడు../
సాయుధుడిగా ఉన్నా .../
నిరాయుధుడిగా ఉన్నా ../
తలవంచని పౌరుషంతో, తలపడ్డాడు శత్రువుతో .../

అతడు కాలంతో కదిలే అధునాతన ఆయుధం పట్టాడు../
శతాబ్దాలుగా స్థిరంగా ఉన్న పురాతన పెన్నుని నేను పట్టాను ../
కవనం కల్పితమే కానీ ../
కలల యథార్థ సమ్మిళితం ../
యథార్థమైన అతని యుద్ధం నా కలాన్ని కదిలించింది ../
కాస్త కల్పితమైనాసరే , కళ్ళకు కట్టినట్లు వర్ణించమంది ../

కఠిన సమయాలలో కవి బాధ్యతను గుర్తుచేసింది .../
జాతియా ఏకతతో తన సిరాను కరిగించమంది ../

# కొత్తవెలుగు

చొక్కర తాతా రావు

అదే ఇల్లు. పెంకుటిల్లు ఇప్పుడు డాబా అయింది. ఇంటిముందు నిలబడి కాలింగ్ బెల్ నొక్కాడు సురేష్.

"ఎవరు కావాలి?" అవతలనుంచి ఎవరో అపరిచితవ్యక్తి అడిగింది. 'ఆమె మాస్టారు భార్య కాదు, మరెవరు? బంధువేమో' అనుకుని ,"చలపతి మాస్టారు ఉన్నారా?" అని అడిగాడు సురేష్.

"రిటైరయ్యాక హైదరాబాదు వెళ్ళిపోయారు కొడుకు దగ్గరకి !", ఆమె అలా చెప్పేసరికి కొంత నిరుత్సాహపడ్డాడు సురేష్.

"వెళ్ళి ఎన్నాళ్ళయింది?"

"రెండేళ్ళయింది"

"హైదరాబాదులో ఎక్కడుంటారు?"

"అమీర్ పేటలో!"

"అడ్రస్ చెబుతారా?"

ఆమె చెప్పిన అడ్రస్ సెల్ లో ఫీడ్ చేసుకున్నాడు సురేష్. ఆమెకు థ్యాంక్స్ చెప్పి అక్కడనుండి లాడ్జ్ కి బయలుదేరాడు సురేష్.

మాస్టారు వైజాగ్ లో ఉన్నారనుకుని ఆయన్ని ఎప్పుడు కలుద్దామా అని ఉత్సాహం తో ఇంతదూరం వస్తే ఆయన లేకపోయేసరికి నిరుత్సాహపడ్డాడు సురేష్. మాస్టారు తను వేరు వేరు చోట్ల ఉన్నప్పటికీ ఇద్దరూ హైదరాబాదులో ఉన్నందుకు సంతోషపడ్డాడు సురేష్.

ట్రైయిన్ లో కూర్చున్నాడేగాని సురేష్ మనసు మాస్టారు చుట్టే తిరుగుతోంది. 'తనకి చదువు నేర్పిన గురువు ఇప్పుడెలా ఉన్నారు? మాస్టారు భార్య అన్నపూర్ణ నిజంగా అన్నపూర్ణే. తన కడుపునింపిన తల్లి', వాళ్ళను ఎప్పుడు చూసేద్దామా అనే ఆదుర్దా సురేష్ లో కనిపిస్తోంది.

★★★★

ఆరోజు... "బడికి రాకుండా నువ్వు ఇక్కడేం చేస్తున్నావ్?", అటువైపు నుంచి వస్తున్న చలపతి మాస్టారు సురేష్ ని అడిగాడు. "మానాన్న బడి మానేయమన్నాడు సార్", సురేష్ చెప్పాడు.

"చదువు మానేసి ఇంట్లో ఏంచేస్తావు?" మాస్టారు ప్రశ్నకి కాస్త జంకి, "పశువులు మేపే పనిలో కుదిరాను" జవాబిచ్చాడు సురేష్.

"మీనాన్నతో మాట్లాడితే మళ్ళీ నువ్వు బడికి వస్తావా? చలపతి అడిగాడు. "నాకు చదువంటే ఇష్టమే మాస్టారూ!" ఎగిరి గంతేశాడు సురేష్.

"మీఅబ్బాయిని ఎందుకు బడి మానిపించేశావ్?" , మాస్టారు అలాఅడుగుతారని రాంబాబు ఎప్పుడూ అనుకోలేదు. "ఆడు నేను పనిలోకెళ్తే గాని మాబతుకులు తెల్లారవు బాబు! ఆడికి సదువెందుకని నేనే బడి మానిపించేసి పనిలో కుదిర్చాను"

"మాఇంట్లో భోజనం పెట్టి చదివిస్తాను, సురేష్ ని ఇకనుంచి బడికి పంపించు" మాస్టారు అంత ప్రేమగా అడిగేసరికి కాదనలేక, "సరేబాబు మీఇష్టం! ఆడికీ సదువుకోవాలనేఉంది. గురువే సదివిస్తానంటే నాకూ ఇష్టమే. రేపే సురేష్ ని బడికి పంపించేత్తాను." అన్నాడు రాంబాబు.

మాస్టారు పుణ్యమా అని సురేష్ మళ్ళీ బడి మెట్లెక్కాడు. సురేష్ తెలివైన కుర్రాడే. చదువులో మిగతా పిల్లలకన్నా ముందుంటాడు. పేదరికం చదువుకి అడ్డు కాకూడదు. ఆ ఒక్క కారణమే సురేష్ ని మళ్ళీ బడికి రప్పించేలా చేసింది. సురేష్ ని మళ్ళీ బడికి రప్పించడం, ఒక మంచి పని చేసినట్టు ఫీలయ్యాడు చలపతి మాస్టారు.

★★★★

సికింద్రాబాద్ స్టేషన్ లో దిగి ట్యాక్సీ పట్టుకుని అమీర్ పేట బయలుదేరాడు సురేష్. ట్యాక్సీదిగి డోర్ నెంబరు ఓసారి చూసుకుని ఓఇంటి ముందు ఆగాడు. గుమ్మం ముందుకెళ్ళి కాలింగ్ బెల్ నొక్కాడు సురేష్.

"ఎవరు?" తలుపుతీసి అడిగాడు అవతల వ్యక్తి. అతను మాస్టారుగారి అబ్బాయి రవి. "నేను సురేష్ ని, చలపతి మాస్టారు గారి స్టూడెంటుని!" "ఓ మీరా!" గుర్తు పట్టాడు రవి.

"మాస్టార్ని చూడాలని వైజాగ్ వెళ్తే మీరు ఇక్కడున్నారని చెప్పారు. నేనూ హైదరాబాదు లోనే ఉంటున్నాను. మాస్టారుగారు, అమ్మగారు ఎలాఉన్నారు?" అడిగాడు సురేష్.

"నాన్నగారు బాగానే ఉన్నారు. అమ్మగారు పోయి ఏడాదయింది!" చెప్పాడు రవి. అమ్మగారు ఈలోకంలో లేరని తెలిసి కాసేపు మౌనంగా ఉండిపోయాడు సురేష్. "ఓసారి మాస్టారుగారిని పిలవండి!". ఆక్షణంలో నాన్నగారి గురించి సురేష్ కి ఏంచెప్పాలో ఎలాచెప్పాలో రవికి ఏమీ తోచలేదు.

"ప్రస్తుతం నాన్నగారు మాతో ఇక్కడ ఉండట్లేదు" చెప్పాడు రవి. "ఎక్కడున్నారో అడ్రస్ చెబితే వెళ్తాను. మాస్టారుగారి సెల్ నెంబర్ కూడా ఇవ్వండి" అడిగాడు సురేష్.

"మోతీనగర్ లో ఉంటున్నారు" అంటూ నాన్నగారి అడ్రస్, సెల్ నెంబర్ సురేష్ కి చెప్పాడు రవి. రవికి థ్యాంక్స్ చెప్పి అక్కడనుండి మోతీనగర్ వెళ్ళాడు సురేష్. మోతీనగర్ సెంటర్లో దిగి, తన పేరుచెప్పి మిమ్మల్ని కలవాలని మాస్టారుకి ఫోన్ చేశాడు సురేష్. దగ్గర్లో తను ఉంటున్న వృద్ధాశ్రమం పేరుచెప్పి అక్కడకు రమ్మనమని చలపతి మాస్టారు సురేష్ తో చెప్పారు.

వృద్ధాశ్రమం పేరు చెప్పగానే సురేష్ ఆలోచనలో పడ్డాడు. ఏదో కీడు శంకించినట్టు ఫీలయ్యాడు. "మాస్టారు నన్ను అక్కడికే ఎందుకు రమ్మన్నట్టు?" సురేష్ మనసులో ఆందోళన రేగింది. వృద్ధాశ్రమాన్ని వెతుక్కుంటూ ముందుకు వెళ్ళాడు సురేష్. కొద్ది దూరంలో వృద్ధాశ్రమం ముందు మాస్టారు నిలబడిఉండడం గమనించాడు సురేష్.

హుటాహుటిన వెళ్ళి మాస్టార్ని ఆమాంతం కౌగిలించుకున్నాడు. ఆ ఆప్యాయత జడివానలో చలపతి మాస్టారు కొద్ది సేపు తడిసి ముద్దయి పోయారు. ఈస్పర్శ తన కొడుకులో చూడలేక పోయాడే అని బాధపడ్డాడు.

"ఎలా ఉన్నారు మాస్టారు?" సురేష్ పలకరించగానే,

"గదిలోకి వెళ్ళి మాట్లాడుకుందాం" అంటూ ఇద్దరు గదిలోకి నడిచారు.ఆ ఆశ్రమం లోపల చుట్టు చిన్న చిన్న గదులున్నాయి. ఓ గదిలోకి వెళ్ళి కింద చాప పరచి తనుకూర్చుని సురేష్ ని కూర్చోమని చెప్పారు చలపతి మాస్టారు.

"ఎలాఉన్నావు, ఏంచేస్తున్నావు?" సురేష్ భుజాలమీద చేతులేసి అడిగాడు చలపతి. "ఇక్కడే హైదరాబాదులోనే సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా ఉంటున్నాను" చెప్పాడు సురేష్. "హైదరాబాదు లోనే ఉంటున్నావా? చాలా సంతోషం!" పైకి నవ్వుతున్నారే గాని మాస్టారు మొహంలో ఏదో దిగులు కనబడింది సురేష్ కి.

"అవును... మీరు ఇక్కడ ఉన్నారేంటి మాస్టారు?" సురేష్ మాటలు చలపతి గుండెలో దాగిన గాయాన్ని రేపింది. మాస్టారు కళ్ళలోంచి సన్నటి నీటిపొర కదలడం సురేష్ గమనించాడు. ఏడాది క్రితం జరిగిన సంఘటన చలపతిని వెంటాడుతూనే ఉంది.

★★★★

"ఓమూడేళ్ళు జాబ్ వీసామీద అమెరికా వెళ్దామనుకుంటున్నాను నాన్నా!" తండ్రి అనుమతి అడిగాడు రవి. "ఇక్కడ నీకు బాగానే ఉందిగా? ఉద్యోగం కోసం అంతదూరం వెళ్ళాలా?" ఎక్కడ కొడుకు తనకి దూరమైపోతాడోనని బాధతో అన్నాడు చలపతి.

"మూడేళ్ళు కష్టపడితే కోటి రూపాయలు సంపాదించుకోవచ్చు. జీవితాంతం కష్టపడినా ఇండియాలో కోటిరూపాయలు కళ్ళజూడలేం" రవి తండ్రి జవాబు కోసం చూస్తున్నాడు.

"అన్నేళ్ళు దూరమైతే పిల్లలు నిన్ను వదలి ఉండగలరా?" కొడుకు అమెరికా వెళ్ళడం చలపతికి ఎంత మాత్రం ఇష్టంలేదు.

"మూడేళ్ళు గడవడం ఎంతసేపు నాన్నా! ఇట్టే గడిచిపోతాయి. నాలుగురాళ్ళు వెనకేసుంటే మంచి ఇల్లు కట్టుకుని సెటిలైపోవచ్చు, ఏమంటారు?" కొడుకు ఆలోచనకూడా బాగానేఉంది.

"నువ్వు అమెరికా వెళ్ళేందుకు నీభార్య ఒప్పుకుందా?" "నన్ను అమెరికా వెళ్ళమని ప్రోత్సహించింది మీకోడలు సుజాతే! ఆమె ఆలోచన బాగానే ఉందని నేను వెళ్ళడానికి నిర్ణయం తీసుకున్నాను" చెప్పాడు రవి.

"సరే మీఇష్టం, ఒకసారి వెళ్ళాలని నిర్ణయించుకున్నాక నేను చెప్పేదేముంది" అన్యమనస్కంగా తన అభిప్రాయం చెప్పాడు చలపతి. చలపతి మనసులో శూన్యం ఆవరించింది. భార్యపోయాక చలపతికి జీవితమే శూన్యమయిపోయింది.

"నాన్నా మీతో ఓవిషయం చెప్పాలి!" విషయం ఎలా మొదలెట్టాలో తెలియక సతమతమవుతున్నాడు రవి. "అదేంటో చెప్పు!" అడిగాడు చలపతి. తండ్రితో విషయం చెప్పడానికి సంశయిస్తున్నాడు రవి. అసలు చెప్పాచ్చో లేదో అని తేల్చుకోలేక పోతున్నాడు. రవి మౌనంగా ఉన్నాడు. నోటివెంట మాట పెగలటం లేదు.

"డబ్బేమైనా కావాలా?" అడిగాడు చలపతి. "అదేం కాదు నాన్నా! నువ్వేమీ అనుకోనంటే ఓమాట అడగాలి!" విషయం చెప్పడానికి ధైర్యం కూడగట్టుకుంటున్నాడు రవి. "అడుగు, నాదగ్గర దాస్తావెందుకు!" తండ్రి అలా అడిగేసరికి రవి ఈసారి విషయం చెప్పేయాలని నిర్ణయించుకున్నాడు.

"అమెరికా నుండి నేను వచ్చేవరకు మీరు ఇంట్లో కాకుండా కొన్నాళ్ళు వృద్ధాశ్రమంలో ఉండండి నాన్నా! నేను అమెరికా నుండి వచ్చేశాక మళ్ళీ ఇంటికి తీసుకుపోతాను" కొడుకు మాటలు విన్న చలపతి గుండెలో పిడుగు పడ్డట్టయింది.

"సుజాత సంగతి మీకు తెలిసిందే. ఇలా అడిగినందుకు నన్ను క్షమించండి నాన్నా!" రవిగొంతు గద్గదికమయింది. ఏదో నిస్సహాయస్థితిలో ఆమాట అన్నాడని చలపతికి తెలుసు. సుజాత ముందు కొడుకు మాట నెగ్గదనీ తెలుసు. అటు భార్య ఇటు తండ్రి మధ్య నలిగిపోతున్నాడు రవి. కొడుకు మాటలకు చలపతి నిశ్చేష్టుడయ్యాడు. కొద్దిసేపు అచేతన స్థితిలోకి వెళ్ళిపోయాడు చలపతి. ఏ నీడనైతే తను నమ్ముకున్నాడో ఆనీడ క్రమేపీ తనకు దూరమవడం జీర్ణించుకోలేక పోతున్నాడు.

"అలాగే...నువు చెప్పినట్టు వృద్ధాశ్రమానికే వెళ్ళిపోతాను. అయితే నాదొక చిన్నమాట. అక్కడకు ఒకసారి వెళ్ళిపోయాక మళ్ళీ ఈ ఇంటికి తిరిగి రాను. ఒకందుకు నీభార్య తీసుకున్న నిర్ణయం మంచిదే. నువ్వులేని ఈ ఇంట్లో నీభార్య నన్ను మనిషిగా చూడదని నీకూ తెలుసు నాకు తెలుసు. ఈ ఇంట్లో ఉండి ఆమెతో బాధలు పడేకన్న వృద్ధాశ్రమమే నాకు సరైనది" ఒక భయానక వాతావరణంలోంచి తేరుకుని చెప్పాడు చలపతి. తండ్రిముందు రవి మొదటి సారి తలదించుకున్నాడు.

రవి మంచోడే. ఎటొచ్చీ పేచీ అంత సుజాతతోనే! చలపతికి ఆమెకి ఒక్కక్షణం పడదు. ఏసందు దొరికినా చలపతిని ఆడిపోసుకోకపోతే ఆమెకు రోజు గడవదు. అలా చలపతిమీద పెరిగిన వైషమ్యం సుజాత మనసులో మొక్కై పెరిగి మానయ్యింది.

'ఏమిటో ఇప్పటి తరం. ముందు తరం బంధాలు అనుబంధాలు, సంప్రదాయాలు చట్టు బండలు చేస్తున్నారు. చేతిలో డబ్బు చూసేసరికి కళ్ళు నెత్తికెక్కుతున్నాయి. ఆకళ్ళు నేల మీదకు దిగేసరికి ఒక జీవితకాలం దాటిపోతుంది.' చలపతి ఆలోచనలు ఆ ఇంటి చుట్టు తిరుగుతున్నాయి. ఆలస్యం చేస్తే ఎక్కడ కొడుకుతో మళ్ళీ చెప్పిస్తుందోనని ఆమరుసటి రోజే బ్యాగుతో సిద్ధమయ్యాడు చలపతి.

"ఈ రోజు మంచిరోజు. మీనాన్నగారిని వృద్ధాశ్రమంలో చేర్పించి రండి!" రవితో సుజాత చెప్పడం చలపతి విన్నాడు.

'కాటికి ఎదురెళ్ళేవాడికి మంచిరోజేముంది. మీరంతా సంతోషంగా ఉండండి' మనవడు, మనవరాళ్ళి దగ్గరకు తీసుకుని గుండెకు

హత్తుకున్నాడు చలపతి. కంటినుండి రెండు కన్నీటిబొట్లు రాలి కిందపడటం రవి చూశాడు. తండ్రిని వృద్ధాశ్రమంలో చేర్పించి వచ్చాడు రవి.

★★★★

"నాలాంటి ఎంతో మందికి విద్యాదానం చేసిన మీకు ఈపరిస్థితి రావడం నిజంగా నమ్మలేక పోతున్నాను మాస్టారు!" చలపతి మాస్టారి రెండు చేతులు పట్టుకుని ఆర్తితో అన్నాడు సురేష్. ఆక్షణంలో సరేష్ ని చూస్తూ చలపతి స్థాణువులా ఉండిపోయాడు.

"మళ్ళీ మిమ్మల్ని ఇంటికి తీసికెళ్ళాలని మీఅబ్బాయికి ఎప్పుడూ అనిపించలేదా?" మాస్టారి జవాబు కోసం చూశాడు సురేష్.

"రవి మాత్రం ఏంచేస్తాడు! నాకోడలు దారిస్తేనే కద నేను ఇంట్లోకి వెళ్ళేది! ఆపని ఈజన్మలో జరగదు. ఆ ఇంటికి వెళ్ళాలన్న ఆశ కూడా నాకులేదు. ఇప్పటికీ వనవాసం చాలు" మధనపడ్డాడు చలపతి.

"మిమ్మల్ని చూడడానికి మీఅబ్బాయి వస్తుంటాడా?"

"పిల్లల్ని తీసుకుని రవి అప్పుడప్పుడు వస్తుంటాడు. కోడలయితే రాదు. ఆమెను నేనెప్పుడు కోడలిగా చూడలేదు. కూతురు కన్న ఎక్కువగా చూశాను. తేడా ఎక్కడుందో నాకయితే తెలీదు", చలపతి గుండెల్లో బాధ గూడుకట్టుకుపోయింది. ఆబాధతోనే అన్నాడు, "కాటికి పోయేవాడికి ఇల్లయితే ఏంటి, వృద్ధాశ్రమమైతే ఏంటి!" అతని మాటల్లో వేదాంతం ధ్వనించింది.

"నేను ఉన్నంతవరకు మీరిలా ఆశ్రమంలో ఉండే పనిలేదు మాస్టారు. ఈ రోజే మనం కూకట్ పల్లిలో ఉన్న మాఇంటికి వెళ్ళిపోదాం. మీరూ నాతోపాటే ఉందురుగాని." సురేష్ రవి కన్నా అంత ఎత్తులో కనిపించాడు.

'నాదగ్గర చదివిన ఓవిద్యార్థి గుర్తుంచుకుని నన్ను వెతుక్కుని నాకోసం వచ్చాడంటే గురువుకున్న గౌరవం, ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గిపోదని సురేష్ నిరూపించాడు' సురేష్ ని రెండుచేతుల్లో పొదువుకున్నాడు చలపతి.

★★★★

ఇంటిముందు కారు ఆగేసరికి అప్పటికే వాళ్ళకోసం సురేష్ భార్య స్వాతి గుమ్మం ముందు నిలబడి ఎదురు చూస్తోంది. చలపతి మాస్టార్ని సాదరంగా ఇంట్లోకి ఆహ్వానించింది స్వాతి. మాస్టారికి స్వాతిని పరిచయం చేశాడు సురేష్.

"మీనాన్నగారు మీతోనే ఉన్నారా?" అడిగాడు చలపతి. మాస్టారు ప్రశ్నకి వెంటనే బదులివ్వలేకపోయాడు సురేష్. "నాన్నగారు పోయి ఏడాది దాటింది మాస్టారు!" చెప్పాడు సురేష్. భోజనాలయ్యాక విశ్రాంతి తీసుకోమని చెప్పి మాస్టార్ని ఒక ప్రత్యేక గదిలో ఉంచాడు సరేష్. తన శిష్యుడు సురేష్ చూపించిన ఆప్యాయతకి విస్తుపోయాడు చలపతి.

ఒకరోజు కొడుకు దగ్గర నుండి ఫోనొచ్చింది చలపతికి. "ఆశ్రమంలో గది ఖాళీచేసి ఎక్కడికి వెళ్ళిపోయారు? వెళ్ళేముందు ఎక్కడికి వెళ్తున్నారో కనీసం ఫోనైనా చేయలేద"ని ఫోనులో తండ్రిని నిందించాడు చలపతి.

"తన ఇంట్లోనే ఉండమని నన్ను సురేష్ వాళ్ళంటికి తీసుకుపోయాడు. సురేష్ అంతగా ప్రాధేయపడుతుంటే కాదనలేక వెళ్ళాను. ఇప్పుడు అక్కడే ఉన్నాను" చెప్పాడు చలపతి. "జాగ్రత్త" అని చెప్పి ఫోన్ ఆఫ్ చేశాడు రవి.ఒకరోజు చలపతిమాస్టార్ని కొత్తగా కట్టిన బడి దగ్గరకు తీసుకునివెళ్ళాడు సురేష్. అప్పటికే అక్కడ బడిపిల్లలతోపాటు వాళ్ళ తల్లిదండ్రులు ఉన్నారు. 'చలపతి పబ్లిక్ స్కూలు' బోర్డుచూసి చలపతి ఆశ్చర్యపోయాడు. అది పేదపిల్లల చదువుకోసం సురేష్ కట్టించిన బడి. మరికొద్ది సేపట్లో ఆబడి ఆవిష్కరణ జరగబోతోంది.

"బడి నాకు చదువిచ్చింది, సంస్కారమిచ్చింది, ఉద్యోగమిచ్చింది. మంచి కుటుంబాన్నిచ్చింది. చిన్నప్పుడు చదువుకోలేని పరిస్థితిలో ఓమహానుభావుడు అన్నీతానై తన ఇంట్లో ఉంచి భోజనం పెట్టి నాకు చదువు చెప్పించాడు. ఆయన ఎవరోకాదు. మాగురువుగారు చలపతి మాస్టారు!", సురేష్ కళ్ళు ఆర్ద్రమయ్యాయి. ఉద్వేగంతో ఊగిపోతూ వేదిక మీంచి చెప్పాడు సురేష్. అధ్యక్షుడు చలపతి మాస్టార్ని మైక్ లో వేదిక మీదకి పిలిచాడు. సురేష్ దగ్గరుండి మాస్టార్ని వేదిక మీదకు తీసుకొచ్చాడు.

"ఇప్పుడు చలపతిమాస్టారు బడిని ఆవిష్కరిస్తారు" అధ్యక్షుడు చెప్పగానే ఆహూతుల సమక్షంలో చప్పట్లమధ్య రిబ్బన్ కట్ చేసి బడిని ఆవిష్కరించారు చలపతి మాస్టారు.

"ఇప్పుడు చలపతిమాస్టారు ప్రసంగిస్తారు" చలపతిమాస్టారు మైక్ ముందుకొచ్చారు.

"నాశిష్యుడు సురేష్ చెప్పింది నిజమే. సురేష్ తెలివైన విద్యార్థి. పేదరికంతో చదువు మధ్యలో ఆపేసినప్పుడు మనలో ఎవరో ఒకరు సహాయం చేయాలి. ఆవిద్యార్థి మళ్ళీ బడికి వెళ్ళేటట్టు చేయాలి. సురేష్ విషయంలో నేను అదే పని చేశాను. నేనే కాదు మీరూ అదేపని చేయాలి. ఇకనుండి ఏపేద విద్యార్థీ చదువుకోసం ఇబ్బంది పడకుండా ఉండేందుకు నాశిష్యుడు 'చలపతి పబ్లిక్ స్కూలు' కట్టించాడు. ఉచితంగా చదువుకోడానికి అన్ని ఏర్పాట్లు చేశాడు. ఉద్యోగం చేయాలన్నా ఊర్లు ఏలాలన్నా చదువుతోనే సాధ్యం. చదువే మనిషికి కొత్తవెలుగు. ఇవాళ నాశిష్యుడు ఒకగొప్ప పనిచేశాడు", అంటూ సురేష్ ని ఆలింగనం చేసుకున్నాడు చలపతి.

చలపతి మాస్టార్ని అశ్రునయనాల మధ్య వేదికమీద దుశ్శాలువతో సత్కరించాడు సురేష్. అంత వయసులోను చలపతి మాస్టారు ఆబడిలో మళ్ళీ పాఠాలు చెప్పడం ప్రారంభించారు. మాస్టారి మీదున్న అభిమానంతో బడి బాధ్యత అంతా ఇప్పుడు చలపతి మాస్టారికే అప్పగించాడు సురేష్.

★★★★

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

**New Jersey**

**Sunday, September 13th at 11:00 AM EST**

isha

# Meditation for Mental Health

## by ISHA FOUNDATION

*Learn Simple tools to create mental balance and inner peace including Isha Kriya, a Powerful meditative process for health, dynamism and wellbeing.*

## Staying Healthy during a pandemic and beyond



by

**Sunita Kanumury,** MD FACAAI

**Please register for the event at our website www.tfasnj.org**

**For additional information:**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Sreedevi Jagarlamudi | 732-470-7055 | Bindu Yalamanchili | 908-240-3167 | Usha Darisipudi | 732-718-4184 |
| Jyothi Gandi | 732-208-9599 | Anuradha Para | 201-312-5335 | Anuradha Dasari | 908-907-1502 |
| Srinivas Cheruvu | 732-447-6686 | Yasoda Dasika | 908-304-3710 | Ravi Annadanam | 917-355-5503 |

*Sponsors*



COLDWELL BANKER | REALTY

Raymond E. Uman, Realtor
302 Route 202/206, Bedminster, NJ 07921
Cell: 201-921-4395, Office:908-658-9000
Email : raymond.uman@cbmoves.com

*Media Support :*

mana tv HD, TV5 NEWS, TV9, TVASIA TELUGU HD, SUNRISE TV, GNN, GK TV, TELUGU NRI RADIO

## ప్రమాదాలే అవసరాలా

సత్య సాయి

తలుపులు కావలటనుచు
తరువుల నరకాలటయా??

దుస్తుల కోసం దుప్పుల చర్మం
ఆస్తుల కోసం అడవుల జ్వలనం
విస్తుల పర్వం నీకున్న గర్వం
చూస్తుండటమేనా విశ్వపు ఖర్మం

నీపెంకి పనులకు నీరింకె ఇలనింక
గోరింక చిలకలు ఎచట నిలిచేనింక

మాటకోరి మధురవాణి కోరుకున్నావు
మాయదారి చరవాణి దరిజేర్చినావు
మాటమంతి మరచి బానిసైనావు నీవు
దాని మాటవినుచు మతిమాలినాడా..
నరుడా నిన్నేమని బతిమాలుదురా◌.

ఓనాడు సుడిగాలి, మరునాడు వడగాలి
మనిషి పాపమ్మింక కడగాలనీ..
పాతాళం కనిపించేలా భూమి కంపించెరా,
సంద్రమున రంధ్రమై  సునామీలే పుట్టెరా..
ప్రకృతే పగబట్టెరా, వికృతము పసిగట్టెరా..
కరోనా కనిపెట్టెరా..మానవుల పనిపట్టెరా..

AITA
AITA CONSULTING SERVICES INC.
AI/ML/RPA || ANALYTICS || IOT || CLOUD || INTEGRATION
NORTH BRUNSWICK NJ, WWW.AITACS.COM
732-658-5164 x400,HR@AITACS.COM

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

**New Jersey**



# Interactive Financial webinar

**Sunday, December 13th 2:30 PM EST**

**FREE**



**Ram Kolluri** MBA CFP® TEP®
Founder / Chairman
Global Wealth Management, LLC
(www.globalwealthllc.com)

## Find out...

- How to save on taxes?
- How to save towards college education costs?
- Why you need life and disability insurance?
- How to save and invest for your retirement?
- Why you need wills and estate planning?
- Why women need to take a proactive role in managing their family savings and investments?

And have your other questions answered...

**Please register for the event at our website www.tfasnj.org**

**For additional information:**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Sreedevi Jagarlamudi | 732-470-7055 | Bindu Yalamanchili | 908-240-3167 | Usha Darisipudi | 732-718-4184 |
| Jyothi Gandi | 732-208-9599 | Anuradha Para | 201-312-5335 | Anuradha Dasari | 908-907-1502 |
| Srinivas Cheruvu | 732-447-6686 | Yasoda Dasika | 908-304-3710 | Ravi Annadanam | 917-355-5503 |

*Media Support :*

mana tv HD · TV5 NEWS · TV9 · TVASIA TELUGU HD · SUNRISE TV · GNN · GK TV · TELUGU NRI RADIO

# COLLEGE FOR FINANCIAL PLANNING®
A KAPLAN COMPANY

## 2021 ANNUAL LIMITS RELATING TO FINANCIAL PLANNING

*Compiled by the faculty of the College for Financial Planning*

| RETIREMENT PLANS | |
|---|---|
| Elective deferrals 401(k), 403(b), 457, and SARSEPs | $19,500 |
| Catch-up contribution | $6,500 |
| Defined contribution (§415(c)(1)(A)) | $58,000 |
| Defined benefit (§415(b)(1)(A)) | $230,000 |
| SIMPLE plan | $13,500 |
| SIMPLE catch-up contribution | $3,000 |
| Maximum includible compensation | $290,000 |
| Highly compensated employee | |
| Lookback to 2020 | $130,000 |
| Lookback to 2021 | $130,000 |
| Key employee (top-heavy plan) | >$185,000 |
| SEP participation limit | $650 |
| IRA or Roth IRA contribution limit | $6,000 |
| IRA or Roth IRA catch-up | $1,000 |
| IRA deduction phaseout for active participants | |
| Single | $66,000-$76,000 |
| Married filing jointly | $105,000-$125,000 |
| Married filing separately | $0-$10,000 |
| Non-active participant married to active participant | $198,000-$208,000 |
| Roth IRA phaseout | |
| Single | $125,000-$140,000 |
| Married filing jointly | $198,000-$208,000 |

| SOCIAL SECURITY | |
|---|---|
| SS wage base | $142,800 |
| FICA tax rate—employee[3] | 7.65% |
| SECA tax rate—self-employed | 15.3% |
| Earnings limitation: | |
| Below FRA ($1 for $2) | $18,960 |
| Persons reaching FRA ($1 for $3) | $50,520 |
| (Applies only to earnings for months prior to attaining FRA) | |
| Social Security cost-of-living adjustment | 1.3% |
| Quarter of coverage | $1,470 |
| Maximum benefit: worker retiring at FRA | $3,148 |
| Estimated average monthly benefit | $1,543 |

**SOCIAL SECURITY FRA**

| Year of Birth | Social Security FRA | Year of Birth | Social Security FRA |
|---|---|---|---|
| 1943–54 | 66 | 1958 | 66 and 8 months |
| 1955 | 66 and 2 months | 1959 | 66 and 10 months |
| 1956 | 66 and 4 months | 1960 and later | 67 |
| 1957 | 66 and 6 months | | |

| ESTATE AND GIFT TAX | |
|---|---|
| Annual gift tax exclusion | $15,000 |
| Estate and gift tax basic exclusion | $11,700,000 |
| Applicable credit amount | $4,625,800 |
| Generation skipping exemption | $11,700,000 |
| Maximum estate tax rate[4] | 40% |

| MEDICARE | |
|---|---|
| Monthly premium: | |
| Part A[1] | $471 |
| Part B[2] | $148.50 |
| Part A: | |
| First 60 days—patient pays a deductible | $1,484 |
| Next 30 days—patient pays per day | $371 |
| Next 60 days (lifetime reserve days) patient pays per day | $742 |
| Skilled nursing benefits | |
| First 20 days—patient pays per day | -0- |
| Next 80 days—patient pays per day | $185.50 |
| Over 100 days—patient pays per day | All costs |
| Part B: | |
| Deductible | $203 |
| Coinsurance | 20% |
| Part D (Prescription Standard Benefit Model): | |
| Deductible | $445 |
| 25% coinsurance on next | $4,130 |
| Out-of-pocket (OOP) threshold | $6,550 |
| Beneficiary then pays coinsurance amount for additional covered expenses. | |

**2021 MEDICARE PART B PREMIUM RATES:**

| YOU PAY | | *If your 2019 income was:* | |
|---|---|---|---|
| **Premium** | **PART D Surcharge** | **SINGLE** | **MARRIED COUPLE** |
| $115.48 Hold Harmless | | $88,000 or less | $176,000 or less |
| $148.50-not Hold Harmless | | $88,000 or less | $176,000 or less |
| $207.90 | $12.30 | $88,001–$111,000 | $176,001–$222,000 |
| $297.00 | $31.80 | $111,001–$138,000 | $222,001–$276,000 |
| $386.10 | $51.20 | $138,000–$165,000 | $276,001–$330,000 |
| $475.20 | $70.70 | $165,001–$500,000 | $330,001–$750,000 |
| $504.90 | $77.10 | Above $500,000 | Above $750,000 |

| YOU PAY | PART D Surcharge | *If you are married filing separately and your 2019 income was:* |
|---|---|---|
| $148.50 | | $88,000 or less |
| $475.20 | $70.70 | $88,001–$412,000 |
| $504.90 | $77.10 | Above $412,000 |

FIGURE - 1

1. The Part A premium of $471 per month applies to persons who have fewer than 30 quarters of coverage under Social Security. For those having 30-39 quarters, the Part A Premium is $259 per month.
2. Beneficiaries not subject to the "hold harmless" provision includes persons not receiving Social Security, those who enroll in Part B for the first time in 2021, dual eligible beneficiaries who have their premiums paid by Medicaid, and beneficiaries who pay an additional income-related premium. ***See Premium rates (Figure I)***
3. The FICA tax rate is comprised of two separate payroll taxes: Employer portion—6.20% for Old-Age, Survivors, and Disability Insurance (OASDI), and 1.45% for Hospital Insurance (HI); Employee portion—6.20% for Old-Age, Survivors, and Disability Insurance (OASDI), and 1.45% for Hospital Insurance (HI). For self-employeds, the SECA is 12.40% for OASDI and 2.90% for HI.
4. A deceased spouse's unused credit amount is portable to a surviving spouse.

CALL – 800.237.9990 | CLICK – WWW.CFFP.EDU

## STANDARD MILEAGE RATES

| | |
|---|---|
| Business use | 58¢ per mile |
| Charitable use (not indexed) | 14¢ per mile |
| Medical use | 20¢ per mile |

## MISCELLANEOUS ITEMS

| | |
|---|---|
| PBGC maximum monthly benefit (at age 65) | $6,034.09 |
| LTC per diem limit | $400 |
| LTC premium as medical expense limitation | |
| Age 40 or under | $450 |
| Age 41-50 | $850 |
| Age 51-60 | $1,690 |
| Age 61-70 | $4,520 |
| Age 71 or older | $5,640 |
| Qualified Transportation Fringes (monthly) | |
| Commuter highway vehicle/transit pass | $270 |
| Qualified parking | $270 |
| Qualified Longevity Annuity Contract | Max $135,000 |
| Health Care Flexible Spending Account | Max $2,750 |

## LTCG RATES BASED ON TAXABLE INCOME

| Filing Status | 0% rate | 15% rate | 20% rate |
|---|---|---|---|
| Single | up to $40,400 | $40,401-$445,850 | over $445,850 |
| Head of household | up to $54,100 | $54,101-$473,750 | over $473,750 |
| Married filing jointly | up to $80,800 | $80,801-$501,600 | over $501,600 |
| Married filing separately | up to $40,400 | $40,401-$250,800 | over $250,800 |
| Estates and trusts | up to $2,700 | $2,701-$13,250 | over $13,250 |

## 2021 TAX RATE SCHEDULES

| If Taxable Income Is | | Then the Gross Tax Payable Is: | | |
|---|---|---|---|---|
| Over | But Not Over | Amount | Plus (percent) | Of the Amount Over |
| **SINGLE TAXPAYERS** (*other than surviving spouses and heads of households*) | | | | |
| $0 | $9,950 | | 10% of taxable income | |
| 9,950 | 40,525 | $995 | 12% | $9,950 |
| 40,525 | 86,375 | 4,664 | 22% | 40,525 |
| 86,375 | 164,925 | 14,751 | 24% | 86,375 |
| 164,925 | 209,425 | 33,603 | 32% | 164,925 |
| 209,425 | 523,600 | 47,843 | 35% | 209,425 |
| 523,600 | -- | 157,804 | 37% | 523,600 |
| **HEADS OF HOUSEHOLDS** | | | | |
| $0 | $14,200 | | 10% of taxable income | |
| 14,200 | 54,200 | $1,420 | 12% | $14,200 |
| 54,200 | 86,350 | 6,220 | 22% | 54,200 |
| 86,350 | 164,900 | 13,293 | 24% | 86,350 |
| 164,900 | 209,400 | 32,145 | 32% | 164,900 |
| 209,400 | 523,600 | 46,385 | 35% | 209,400 |
| 523,600 | -- | 156,355 | 37% | 523,600 |
| **MARRIED INDIVIDUALS** (*and surviving spouses*) **FILING JOINT RETURNS** | | | | |
| $0 | $19,900 | | 10% of taxable income | |
| 19,900 | 81,050 | $1,990 | 12% | $19,900 |
| 81,050 | 172,750 | 9,328 | 22% | 81,050 |
| 172,750 | 329,850 | 29,502 | 24% | 172,750 |
| 329,850 | 418,850 | 67,206 | 32% | 329,850 |
| 418,850 | 628,300 | 95,686 | 35% | 418,850 |
| 628,300 | -- | 168,994 | 37% | 628,300 |
| **MARRIED INDIVIDUALS FILING SEPARATE RETURNS** | | | | |
| $0 | $9,950 | | 10% of taxable income | |
| 9,950 | 40,525 | $995 | 12% | $9,950 |
| 40,525 | 86,375 | 4,664 | 22% | 40,525 |
| 86,375 | 164,925 | 14,751 | 24% | 86,375 |
| 164,925 | 209,425 | 33,603 | 32% | 164,925 |
| 209,425 | 314,150 | 47,843 | 35% | 209,425 |
| 314,150 | -- | 84,497 | 37% | 314,150 |
| **FIDUCIARY** (*estates and trusts*) **TAXPAYERS** | | | | |
| $0 | $2,650 | | 10% of taxable income | |
| 2,650 | 9,550 | $265 | 24% | $2,650 |
| 9,550 | 13,050 | 1,921 | 35% | 9,550 |
| 13,050 | -- | 3,146 | 37% | 13,050 |

## HEALTH SAVINGS ACCOUNT

| | |
|---|---|
| Minimum Deductible Amount | |
| Single | $1,400 |
| Family | $2,800 |
| Maximum Out-of-Pocket Amount | |
| Single | $7,000 |
| Family | $14,000 |
| HSA Statutory Contribution Maximum | |
| Single | $3,600 |
| Family | $7,200 |
| Catch-up contributions (age 55 or older) | $1,000 |

## EDUCATION

| | |
|---|---|
| EE bonds for education—exclusion phaseout | |
| Single | $83,200-$98,200 |
| Married filing jointly | $124,800-$154,800 |
| Coverdell Education Savings Account ($2,000 limit) phaseout | |
| Single | $95,000-$110,000 |
| Married filing jointly | $190,000-$220,000 |
| Lifetime Learning Credit—20% of qualified expenses up to $10,000 | |
| Single | $59,000-$69,000 |
| Married filing jointly | $119,000-$139,000 |
| American Opportunity tax credit—maximum of $2,500 | |
| 100% up to $2,000 of qualified expenses | |
| 25% on next $2,000—phaseout: | |
| Single | $80,000-$90,000 |
| Married filing jointly | $160,000-$180,000 |
| Education loan deduction ($2,500) phaseout | |
| Unmarried | $70,000-$85,000 |
| Married filing jointly | $140,000-$170,000 |

## INCOME TAX

| | |
|---|---|
| Standard deduction | |
| Single | $12,550 |
| Married filing jointly | $25,100 |
| Head of household | $18,800 |
| Married filing separately | $12,550 |
| Kiddie tax limited standard deduction | $1,100 |
| Individual eligible to be claimed as dependent—greater of $1,100 or earned income plus $350, not to exceed full standard deduction of $12,550. | |
| Elderly or blind additional deduction | |
| Single | $1,700 |
| Married | $1,350 |
| Section 179 | |
| Maximum election | $1,050,000 |
| Phaseout begins | $2,620,000 |
| Adoption credit (nonrefundable) | |
| Maximum | $14,440 |
| Phaseout | $216,660-$256,660 |
| Medicare Contribution tax and additional Medicare tax | |
| Single | $200,000 |
| Head of household | $200,000 |
| Married filing jointly | $250,000 |
| Child tax credit | |
| Dependent under age 17 | $2,000 |
| Other dependents | $500 |
| Phaseout ($50 for every $1,000 over) | |
| Single | $200,000 |
| Married filing jointly | $400,000 |

| ALTERNATIVE MINIMUM TAX (AMT) | Exemption | Phaseout |
|---|---|---|
| Single | $73,600 | $523,600 |
| Married filing jointly | $114,600 | $1,047,200 |
| Married filing separately | $57,300 | $523,600 |
| Trusts and estates | $25,700 | $85,650 |

## AMT RATES

| |
|---|
| 26% up to $199,900 of AMT base |
| 28% over $199,900 of AMT base |

COLLEGE FOR FINANCIAL PLANNING®
A KAPLAN COMPANY

CALL – 800.237.9990 | CLICK – WWW.CFFP.EDU

# సంక్రాంతి 2021 సంబరాలు - మా అనుభవాలు

మానికొండ శ్రీహరినారాయణ ప్రణవ్
మానికొండ సుధాస్రవంతి

తెలుగు కళాసమితి సంక్రాంతి సంబరాలు జనవరి 30, 2021 తేదీన ఎంతో కనువిందుగా జరిగాయి.

ఈ వేడుకలలో మేమిద్దరం స్వచ్ఛంద సేవక బృందపు యువ ప్రతినిధులుగా పాల్గొన్నాము.

ఆనాటి కార్యక్రమంలో సూత్రధారులుగా వ్యవహరించనున్న జట్టును యువత సేవల విభాగపు అధ్యక్షురాలు శ్రీమతి దశిక యశోద గారు పరిచయం చేశారు.

సకల విఘ్నములను తొలగించు దైవమైన వినాయకుని స్తుతిస్తూ ''మూషిక వాహన'' అను బృంద నాట్యంతో ఆ సంబరాలు మొదలయ్యాయి.

తరువాత తమ గాన, నాట్య ప్రతిభలను ప్రదర్శిస్తూ అనేకమంది యువ కళాకారులు ప్రేక్షకులను అలరింపచేశారు.

ఈ పండుగయొక్క విశిష్టతను, దానిని జరుపుకొను విధానాన్ని విశదీకరిస్తూ మేమిద్దరం తయారుచేసిన ప్రదర్శనను చూపించాము.

పండుగ రోజుల్లో సమితి సభ్యుల ఇండ్లలో జరిగిన భోగి పళ్ళ వేడుకలు, బొమ్మల కొలువు సంబరాలను అందరం తిలకించాము.

యువతను ప్రోత్సహించేందుకు నిర్వహించిన తెలుగు మాట్లాట, పద్య పారాయణ పోటీల విజేతలను ప్రకటించారు.

పరమ శివుని కొలిచే బృందగానంతో ఆనాటి సాంస్కృతిక కార్యక్రమం ముగిసింది.

ఈ కార్యక్రమంలో పాల్గొను అవకాశమిచ్చి, మా వంటి యువతను ప్రేరేపింప చేస్తున్న తెలుగు కళా సమితికి మా హృదయపూర్వక ధన్యవాదములు.








Contact me about a career that can better your financial future while helping others with theirs.

**Thevan Theivakumar**
**Executive Partner**
CLF®

**Phone:** (732) 744-3763
**Cell:** (732) 319-8758
**ntheivakuma@ft.newyorklife.com**

**New York Life Insurance Company**
379 Thornall Street
8th Floor
Edison, NJ 08837

DIVERSITY JOURNAL 2016 DIVERSITY LEADER AWARD
BEST PLACES TO WORK 2017 for LGBT Equality 100% CORPORATE EQUALITY INDEX
training TOP 125

To learn more about our awards and recognition visit: www.newyorklife.com

SMRU1694783 (Exp. 9/30/2018) EOE M/F/D/V/SO

Insure. Prepare. Retire.

**Be good at life.**

NEW YORK LIFE